Tel Tel - 20684

మన

ప్రజా అక్షరం

ప్రతి అక్షరం... ప్రజల పక్షం...

TELUGU DAILY NEWS PAPER

తెలుగు దినపత్రిక

సంపుటి : 3 సంచిక : 236

శుక్రవారం నవంబర్ 06 2026 - పేజీలు - 8

PUBLISHED FROM HYDERABAD RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, VIJAYAVADA, VISHAKAPATNAM, TIRUPATHI



'ధైర్యం ఉంటే ప్రధానికి అధికారికంగా

లేఖ రాయండి'



న్యూ ఢిల్లీ :ఎస్ఐఆర్, ఈవీఎంల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ చర్చకు రావాలంటూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విసిరిన సవాల్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. రాహుల్‌కు నిజంగానే చర్చించాలనే చిత్తశుద్ధి, ధైర్యం ఉంటే ప్రధానమంత్రికి అధికారికంగా లేఖ రాయాలని సూచించారు. ఎస్ఐఆర్, ఈవీఎంలు, చొరబాటుదారుల అంశాలపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.రాహుల్‌పై అమిత్ షా విమర్శలుహరియాణాలోని కర్నాల్‌లో బీజేపీ నిర్వహించిన 'లోక్‌తంత్ర బచావో, అరాజకత హఠావో' యాత్రలో

మిగతా 2లో...

అధికారం కోసం బీజేపీ ఎంతకైనా తెగిస్తుంది



మహారాష్ట్రమహారాష్ట్రలోని మహాయుతి కూటమిపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఇటీవల కొల్హాపుర్?లో జరిగిన గోకుల్ డెయిరీ కోఆపరేటివ్ ఎన్నికల్లో ప్రజా తీర్పును తారుమారు చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించింది. డైరెక్టర్ల బోర్డులో మెజారిటీని దక్కించుకోవడానికి ఎన్నికల తర్వాత నిబంధనలను మార్చిందని దుయ్యబట్టారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం తన ఎక్స్ ఖాతాలో పోస్టు పెట్టారు."గోకుల్ డెయిరీ ఎన్నికల్లో పాడి రైతులు బీజేపీ కూటమిని ఓడించారు. అందుకే ఎన్నికల తర్వాత బీజేపీ నిబంధనలను మార్చింది. ఇందుకోసం బోర్డులో నలుగురు డైరెక్టర్లను నియమించి

మిగతా 2లో...

బీసీ సంఘాలకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్

ఆత్మగౌరవ భవనాలకు భారీగా నిధులు

- హైదరాబాద్‌లో 38 బీసీ కుల సంఘాల భవనాలకు నిధులు
- ఆత్మగౌరవ భవనాల నిర్మాణం కోసం రూ. 88.50 కోట్లు మంజూరు
- ఏడాదిలోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యం
- భూములు వెనక్కి తీసుకుంటారనే ప్రచారంలో నిజం లేదని స్పష్టీకరణ
- నిర్మాణాల్లో జాప్యం జరిగితే సంఘాలదే అని మంత్రి పొన్నం హెచ్చరిక



హైదరాబాద్ :వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమం దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లో 38 బీసీ కుల సంఘాల కోసం 'ఆత్మగౌరవ భవనాల' నిర్మాణానికి రూ. 88.50 కోట్లు మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివిధ కుల సంఘాల ప్రతినిధులకు ప్రభుత్వ ఉత్తర్వుల (జీవో) పత్రాలను అందజేశారు. అన్ని కులాల సామాజిక, సాంస్కృతిక, విద్యాభివృద్ధి లక్ష్యంగా ఈ భవనాల

మిగతా 2లో...

గ్లోబల్ సమ్మిట్‌కు

పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేయాలి

- టూరిజానికి మరింత సమ ప్రాధాన్యం ఇవ్వాలి
- ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి



హైదరాబాద్, నవంబరు 5 :

గ్లోబల్ సమ్మిట్‌కు పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్‌కు హాజరయ్యే ప్రతి ప్రతినిధికి ఒక లైజనింగ్ అధికారిని నియమించాలని దిశానిర్దేశం చేశారు. (గురువారం) తెలంగాణ కేబినెట్ సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రుల, అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. గ్లోబల్ సమ్మిట్‌కు వచ్చే అతిథులు ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న వెంటనే ప్రతినిధుల రిజిస్ట్రేషన్, పాసుల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.గ్లోబల్ సమ్మిట్‌కు ముందే పూర్తి సమాచారాన్ని ప్రతినిధులకు అందజేయాలని సీఎం సూచించారు. ప్రతి విభాగానికి ప్రత్యేక అధికారి, సెక్యూరిటీ అధికారిని నియమించాలని మార్గనిర్దేశం చేశారు. టూరిజానికి మరింత సమ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. తెలంగాణలో ఉన్న ప్రముఖ టూరిస్ట్ స్పాట్‌లను గ్లోబల్ సమ్మిట్‌లో ప్రదర్శించాలని నిర్దేశించారు. వాతావరణ మార్పులపైన గ్లోబల్ సమ్మిట్‌లో ప్రత్యేకంగా

మిగతా 2లో...

కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన..

అభివృద్ధి పనులపై ఫోకస్



హైదరాబాద్, నవంబరు 5 :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నవంబరు 7, 8, 9 తేదీల్లో కొడంగల్‌లో పర్యటించనున్నారు. మూడు రోజుల పాటు కొడంగల్ నియోజకవర్గంలో సీఎం వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. రూ. 9,053 కోట్లతో 13 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. రూ. 46.08 కోట్లతో నిర్మించిన 10 ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవాలకు హాజరుకానున్నారు. నవంబరు 7వ తేదీన హకీంపేటలో మెగా రైతుమేళా, ఇండస్ట్రీయల్ ఎక్స్‌పోను ప్రారంభించనున్నారు. రైతుమేళాలో ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో సీఎం ముఖాముఖి నిర్వహించనున్నారు.పారిశ్రామికవేత్తలతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. నవంబరు 8వ తేదీన స్వయం సహాయక సంఘాల మహిళలతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. లగచర్ల ఇండస్ట్రీయల్ కారిడార్‌లో రూ. 81 కోట్లతో ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయనున్నారు. రూ. 5,060 కోట్లతో కొత్వాల్‌గూడ – నాచారం రేడియల్ రోడ్డు –2కు శంకుస్థాపన చేయనున్నారు.

మిగతా 2లో...

ఆర్ఆర్ ట్యాక్స్' నిజమే అయితే చర్యలేవి?

మోదీ, షాలకు కేటీఆర్ ప్రశ్న

- ఆర్ఆర్ ట్యాక్స్‌పై కేటీఆర్ మరోసారి విమర్శలు
- చదరపు అడుగుకు రూ.200 వసూలు చేస్తున్నారని ఆరోపణ
- బిల్డర్లు, డెవలపర్లకు విషయం తెలుసన్న కేటీఆర్
- విమర్శలు చేస్తున్న కేంద్రం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్న
- బీజేపీ-కాంగ్రెస్ మధ్య అవగాహన ఉందని ఆరోపణ



హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో 'ఆర్ఆర్ ట్యాక్స్' వ్యవహారాన్ని మరోసారి తెరపైకి తెచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ అగ్రనేతలు ఆరోపణలు చేస్తున్నారే తప్ప చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలను ప్రశ్నించారు. హైదరాబాద్‌కు వచ్చిన ప్రతిసారీ విమర్శలు చేయడం మినహా కేంద్రం చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు.తన ఎక్స్ పోస్టులో కేటీఆర్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో ఏ బిల్డర్‌ను, డెవలపర్‌ను అడిగినా 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్ల గురించి చెబుతారని పేర్కొన్నారు. చదరపు అడుగుకు రూ. 200 చొప్పున వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు నిజం కాదా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఈ విషయం అందరికీ తెలిసినప్పుడు కేంద్రంలోని బీజేపీ పెద్దలకు తెలియదా అని నిలదీశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ కలిసి 'ఆర్ఆర్ ట్యాక్స్' పేరుతో కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని ప్రధాని

మిగతా 2లో...

కాంగ్రెస్ సీఎంలను

హైకమాండ్ కించ పరుస్తుందా?



ఢిల్లీ: రాజకీయాల్లో కొన్నిసార్లు అనుకోకుండా జరిగే పరిణామాలు, పొరపాట్లు విపక్షాలకు పెద్ద రాజకీయ ఆయుధాలుగా మారిపోతాయి. కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ , తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిలకు సభలు, నిరసన ర్యాలీల వేదికగా ఎదురైన కొన్ని సంఘటనలు ఇప్పుడు జాతీయ , రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ పాల్గొన్న నిరసన ర్యాలీలలో ఈ ఇద్దరు అగ్ర నేతలను పక్కకు తోసివేసిన దృశ్యాలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. ఇద్దరు సీఎంలకు చేదు అనుభవం ముఖ్యంగా ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో జరిగిన ఓట్ బచావో. దేశ్ బచావో ఆందోళన సందర్భంగా ప్రియాంకా గాంధీ వెనుకాల వస్తున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని భద్రతా సిబ్బంది వెనక్కి నెట్టివేయడం, ఆయన కొద్దిసేపు ఇబ్బంది పడటంపై ప్రత్యర్థి పార్టీలు తీవ్రస్థాయిలో దాడి ప్రారంభించాయి. అంతకుముందు ఢిల్లీ మార్చ్‌లోనే డీకే శివకు మార్‌ను కూడా ఇదే తరహాలో రాహుల్ గాంధీ సెక్యూరిటీ పక్కకు జరపడంపై కాంగ్రెస్ అధిష్ఠానానికి సొంత ముఖ్యమంత్రులు

మిగతా 2లో...

సమస్యల వలయంగా

'సర్' ప్రక్రియ

- సర్ అభ్యంతరాలు, ఫిర్యాదులు, నోటీసుల విచారణ గడువు నవంబరు 26తో ముగియనుంది.
- ముసాయిదా జాబితా ప్రకటించిన రోజు తొలగించిన 73 లక్షల ఓట్లపైనే ప్రస్తుతం చర్చ నడుస్తోంది.



హైదరాబాద్: ఓటర్ల ప్రత్యేక సవరణ జాబితాలో భాగంగా డ్రాఫ్ట్ లిస్ట్?ను ప్రకటించిన రోజు తొలగించిన 73,39,235 ఓట్లు ఏమవు తాయన్న చర్చ ప్రస్తు తం నడుస్తోంది. చిరునామాలో లేకపోవడం, మృతి చెందడం, శాశ్వతంగా వలస వెళ్లడం, డూప్లికేట్ (ఏఎస్‌డీడీ) కారణాలను చూపుతూ ఓట్ల ముసాయిదా జాబితాలో వీరి పేర్లను జత చేయలేదు. ఏఎస్‌డీడీ జాబితాలో నిజమైన ఓట రు పేరు ఉంటే, మళ్లీ కొత్తగా ఫారం–6 ద్వారా ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల అధికారులు వెల్లడించారు.ఆగస్టు 17న ఎన్నికల సంఘం ముసాయిదా జాబితా ప్రకటించింది. కొత్త ఓటు కోసం ఇప్పటివరకు 2.39 లక్షల దరఖాస్తులే వచ్చాయి. సర్ అభ్యంతరాలు, ఫిర్యాదులు,

మిగతా 2లో...

అయ్యప్ప సొసైటీపై సర్వే చేయాలి

రేవంత్ సర్కారుకు కవిత నెల రోజుల డెడ్‌లైన్



హైదరాబాద్: హైదరాబాద్ లోని ఖానామెట్ అయ్యప్ప సొసైటీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సమగ్ర సర్వే నిర్వహించాలని టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇందుకోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నెల రోజుల గడువు ఇస్తున్నామని, లేదంటే తమ పార్టీ కార్యకర్తలే అక్రమ కట్టడాలకు 'రెడ్ మార్క్' వేస్తా రని హెచ్చరించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అయ్యప్ప సొసైటీలో సుమారు 750 అక్రమ నిర్మాణాలు జరిగాయని కవిత ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులే దగ్గరుండి పర్మిషన్లు ఇప్పించి డబ్బులు దండుకుంటున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. భూములు,

మిగతా 2లో...

ఏపీ సీఎంఆర్ఎఫ్‌కు విట్ యూనివర్సిటీ

రూ.కోటి విరాళం.



అమరావతి, నవంబర్ 5:

ఆర్నబ్, మురసు తుఫాన్‌ల బాధితుల సహాయ, పునరావాస కార్యక్రమాల కోసం విట్ యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ జి. విశ్వనాథన్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధికి కోటి రూపాయలు విరాళంగా అందించారు. అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి రూ.కోటి డీడీని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ విశ్వనాథన్.. ప్రకృతి విపత్తుల

మిగతా 2లో...

ప్రజా అక్షర న్యూస్ TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

సంపాదకీయం

ఓటరు జాబితాల సవరణపై కాంగ్రెస్ - బీజేపీ సమరం!

ఎస్ఐఆర్ చుట్టూ ముదురుతున్న రాజకీయ వివాదం.. ఓటు హక్కుకు ముప్పు అంటున్న విపక్షాలు.. అక్రమ ఓట్ల తొలగింపునకు అడ్డుకట్ట వేయాలంటున్న బీజేపీ.. ఎన్నికల సంఘం పారదర్శకతపై దేశవ్యాప్తంగా చర్చ



భారత ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనది. ప్రజలు తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు రాజ్యాంగం కల్పించిన ఈ హక్కు ప్రజాస్వామ్యానికి పునాది. అలాంటి ఓటు హక్కుకు సంబంధించిన ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ఇప్పుడు దేశవ్యాప్తంగా రాజకీయ దుమారాన్ని రేపుతోంది. ఓటరు జాబితాలను ప్రక్షాళన చేయడం ద్వారా నకిలీ, మరణించిన, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన ఓట్లను తొలగించాలన్నది ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రక్రియ ఉద్దేశం. అయితే ఈ ప్రక్రియ అమలులో పారదర్శకత లోపిస్తోందని, అర్హులైన ఓటర్ల పేర్లు కూడా తొలగిపోయే ప్రమాదం ఉందని కాంగ్రెస్ సహా విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. మరోవైపు ఓటరు జాబితాల ప్రక్షాళనను వ్యతిరేకించడం ద్వారా అక్రమ ఓట్లకు విపక్షాలు మద్దతు ఇస్తున్నాయని బీజేపీ విమర్శిస్తోంది. దీంతో ఓటరు జాబితాల సవరణ అంశం పరిపాలనా ప్రక్రియ నుంచి రాజకీయ పార్టీల మధ్య ప్రధాన పోరాటంగా మారింది. **ఓటరు జాబితాల సవరణపై రాజకీయ రగడ.. కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ** ఎస్ఐఆర్‌పై ఆరోపణలు, ప్రత్యారోపణలు.. ఢిల్లీలో కాంగ్రెస్ కూటమి, హైదరాబాద్‌లో బీజేపీ బలప్రదర్శన.. ప్రజాస్వామ్య సంస్థల విశ్వసనీయతపై ప్రశ్నలు.. ప్రసంగాలు కాదు, ఆచరణలోనే నిజాయితీ నిరూపించుకోవాలంటున్న ప్రజలుభారత ప్రజాస్వామ్యంలో ఎన్నికలు, ఓటు హక్కు అత్యంత కీలకమైన అంశాలు. ప్రజలు తమ పాలకులను ఎన్నుకునేందుకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. అలాంటి ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ఇప్పుడు దేశ రాజకీయాల్లో పెను వివాదానికి కేంద్రబిందువుగా మారింది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఓటరు జాబితాల్లో అక్రమాలు జరుగుతున్నాయని, అర్హులైన ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారని ఆరోపిస్తుండగా, బీజేపీ మాత్రం అక్రమ ఓట్లు, నకిలీ ఓటర్లను తొలగించడాన్ని వ్యతిరేకించడం వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయని విమర్శిస్తోంది. ఈ వివాదం నేపథ్యంలో నవంబర్ 1న ఢిల్లీలో కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు, నవంబర్ 2న హైదరాబాద్‌లో బీజేపీ భారీ ర్యాలీలు నిర్వహించాయి. అయితే ఈ ప్రదర్శనల వల్ల ప్రజలకు కొత్తగా తెలిసిన విషయాలేమిటి? సమస్య పరిష్కారానికి రాజకీయ పార్టీలు చూపిస్తున్న చిత్తశుద్ధి ఎంత? అన్న ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. **ర్యాలీలతో సమస్యకు పరిష్కారం లభిస్తుందా?** ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి రాజకీయ పార్టీకి ఉంటుంది. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడం, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం ప్రతిపక్షాల బాధ్యత. అదే సమయంలో అధికారంలో ఉన్న పార్టీలు విమర్శలకు సమాధానం చెప్పాలి. కానీ ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకోవడం, భారీ ర్యాలీలు నిర్వహించడం, ప్రత్యర్థులను దూషించడం వల్ల సమస్యకు పరిష్కారం లభించదు. ఢిల్లీలో 'ఓట్ చోర్ గద్దీ ఛోడ్' నినాదంతో కాంగ్రెస్ కూటమి నిరసన తెలపగా, హైదరాబాద్‌లో 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి.. అరాచకత్వాన్ని తరిమికొట్టండి' అంటూ బీజేపీ సభ నిర్వహించింది. రెండు పార్టీలూ తమ వాదనలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నించాయి. అయితే ర్యాలీల వల్ల నగరాల్లో ట్రాఫిక్ సమస్యలు, ప్రజలకు అసౌకర్యం తప్ప అసలు సమస్యపై స్పష్టత ఎంతవరకు వచ్చిందన్నది ఆలోచించాల్సిన విషయం. ప్రజలకు కావాల్సింది రాజకీయ నాయకుల ప్రసంగాలు కాదు.. తమ ఓటు హక్కుకు భరోసా. **13 కోట్ల ఓట్ల తొలగింపు.. నిజానిజాలు తేలాలి** దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో సుమారు 13 కోట్ల ఓట్లు తొలగించారన్నది విపక్షాల ప్రధాన ఆరోపణ. అయితే తొలగించిన ఓట్లన్నీ అర్హులైన భారత పౌరులవే అని భావించడం సరికాదు. మరణించిన వ్యక్తులు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లినవారు, ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో ఓటు నమోదు చేసుకున్నవారు, అర్హత లేని వ్యక్తుల పేర్లు కూడా ఓటరు జాబితాల్లో ఉండే అవకాశం ఉంది. అలాంటి పేర్లను తొలగించడం ఎన్నికల ప్రక్రియలో అవసరమైన చర్యే. అయితే ఆ పేర్ల తొలగింపు పేరుతో అర్హులైన పౌరుల ఓటు హక్కును కూడా తొలగిస్తే అది తీవ్రమైన తప్పిదం అవుతుంది. ముఖ్యంగా చిన్నచిన్న సాంకేతిక కారణాలు చూపి, సరైన విచారణ లేకుండా ఓటర్ల పేర్లు తొలగించారనే ఆరోపణలు వస్తున్నప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయకూడదు. తొలగించిన మొత్తం పేర్లలో ఎంతమంది అనర్హులు? ఎంతమంది అర్హులైన ఓటర్లు? ఏ కారణాలతో పేర్లు తొలగించారు? అనే వివరాలను ఎన్నికల సంఘం స్పష్టంగా వెల్లడించాలి. అప్పుడే ప్రజల్లో నెలకొన్న అనుమానాలకు తెరపడుతుంది. **ఎన్నికల సంఘం బాధ్యత ఏమిటి?** ఎన్నికల నిర్వహణలో భారత ఎన్నికల సంఘం అత్యంత కీలకమైన రాజ్యాంగ సంస్థ. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరగడం, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం దాని ప్రాథమిక బాధ్యత. ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్, ఇతర విపక్షాలు నిర్దిష్టమైన ఆరోపణలు చేస్తున్నప్పుడు వాటికి ఎన్నికల సంఘమే స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలి. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నేతలు ఎన్నికల సంఘం తరఫున వాదనలు వినిపించడం కంటే, ఆ సంస్థ తనంతట తానుగా ప్రజలకు వివరణ ఇవ్వడం ముఖ్యం. రాజ్యాంగ సంస్థల స్వతంత్రతపై ప్రజలకు ఎలాంటి సందేహాలు రాకుండా వ్యవహరించాల్సిన బాధ్యత వాటిపై ఉంది. ఎన్నికల సంఘం నిర్ణయాలు నిష్పక్షపాతంగా ఉన్నాయని ప్రజలు నమ్మినప్పుడే ఎన్నికల ప్రక్రియపై విశ్వాసం బలపడుతుంది. విమర్శలు వచ్చిన ప్రతిసారీ రాజకీయ నాయకులు ఎదురుదాడికి దిగడం కంటే, వాస్తవాలను వెల్లడించడం ద్వారా అనుమానాలను నివృత్తి చేయడం సముచితం. **సుప్రీంకోర్టు జోక్యం.. అర్హులైన ఓటర్లకు న్యాయం జరగాలి** ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన వివాదం ఇప్పటికే సుప్రీంకోర్టు వరిధిలోకి వెళ్లింది. అర్హులైన ఓటర్లు తమ పేర్లు జాబితాల నుంచి తొలగిపోయాయని భావిస్తే, అలాంటి వారిని గుర్తించి న్యాయస్థానం దృష్టికి తీసుకురావాల్సిన అవసరం ఉంది. కేవలం రాజకీయ వేదికలపై ఆరోపణలు చేయడం వల్ల ఉపయోగం ఉండదు. ఎవరి ఓటు హక్కు తొలగిపోయింది? ఏ కారణంతో తొలగించారు? సంబంధిత వ్యక్తి అర్హత కలిగిన పౌరుడేనా? అధికారుల విచారణలో ఎక్కడ లోపం జరిగింది? వంటి అంశాలకు ఆధారాలు సమర్పించాలి. అర్హులైన ఓటర్లను గుర్తించి న్యాయస్థానం ముందు నిలబెట్టాలని సుప్రీంకోర్టు సూచించిన నేపథ్యంలో కాంగ్రెస్ సహా విపక్షాలు ఆ దిశగా కార్యాచరణ చేపట్టాలి. ఆరోపణలను నిరూపించే బాధ్యతను విస్మరించి కేవలం రాజకీయ ప్రసంగాలకే పరిమితమైతే వాటి విశ్వసనీయత దెబ్బతింటుంది.

(మొదటి పేజీ తరువాయి)

'ధైర్యం ఉంటే ప్రధానికి అధికారికంగా

అమిత్ షా ప్రసంగించారు. పార్లమెంట్‌ను సజావుగా నడవనివ్వకుండా బయట రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని తిరిగితే సరిపోదని, ప్రవర్తన కూడా రాజ్యాంగబద్ధంగా ఉండాలని రాహుల్ గాంధీకి హితవు పలికారు. పార్లమెంట్‌లో చర్చలకు సహకరించకుండా వాకౌట్లు చేయడం, ఆందోళనలకు దిగడం కాంగ్రెస్ సంస్కృతిగా మారిందని విమర్శించారు. మృతుల పేర్లతో పాటు మూడు కోట్ల మంది బంగ్లాదేశ్ చొరబాటుదారులు, రోహింగ్యాల బోగస్ ఓట్లను ఎన్నికల సంఘం తొలగిస్తుంటే రాహుల్ గాంధీకి ఎందుకు అభ్యంతరమని ప్రశ్నించారు. చొరబాటుదారులే కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకుగా ఉన్నారని, అందుకే ఓటర్ల జాబితా ప్రక్షాళనను అడ్డుకునేందుకు 'ఓట్ల చోరీ' అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. దేశ పౌరులకు మాత్రమే ఓటు హక్కు ఉండాలని, చొరబాటుదారుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తప్పనిసరిగా తొలగించాలని అమిత్ షా పేర్కొన్నారు. పార్లమెంట్‌లో చర్చకు బదులు ఆందోళనలా? ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ చర్చలకు అత్యున్నత వేదిక అని అమిత్ షా అన్నారు. అలాంటి వేదికలో కీలక అంశాలపై చర్చించకుండా కాంగ్రెస్ అడ్డంకులు సృష్టిస్తోందని విమర్శించారు. పార్లమెంట్‌ను పనిచేయనివ్వకుండా బయట వీధుల్లో ఆందోళనలు చేస్తూ అరాచకాన్ని ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. 80 ఏళ్ల ప్రజాస్వామ్యం తమ మోసాలకు లొంగిపోతుందని కాంగ్రెస్ భావిస్తోందా అని ప్రశ్నించారు. పార్లమెంట్, శాసనసభలు, గ్రామాలు, పొలాల్లోనూ బీజేపీ కాంగ్రెస్‌కు తగిన సమాధానం ఇస్తుందని వ్యాఖ్యానించారు. ప్రజలను సమీకరించి ఆందోళనలు చేయాలని కాంగ్రెస్ భావిస్తే, ఎదుర్కొనేందుకు బీజేపీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, అరాచకాన్ని తొలగించండి' యాత్ర రాహుల్ గాంధీకి బలమైన సమాధానమని పేర్కొన్నారు. ఓటు హక్కు విలువను వివరించిన సీఎం సైనీమరోవైపు, హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ కూడా కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యానికి అతిపెద్ద బలం సామాన్య పౌరుడి ఓటు అని అన్నారు. సంపద, పలుకుబడి, ప్రముఖ కుటుంబాల మద్దతు లేకపోయినా, పోలింగ్ బూత్‌లో ప్రతి పౌరుడికి సమాన ఓటు హక్కు ఉంటుందని వివరించారు. ఆ ఒక్క ఓటు రైతుల కష్టం, కార్మికుల ఆకాంక్షలు, యువత భవిష్యత్తు, మహిళల ఆశలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిర్వహించే ఓటర్ల జాబితా సవరణ సాధారణ ప్రక్రియేనని సైనీ అన్నారు. అయితే కాంగ్రెస్ అసత్యాలను ప్రచారం చేస్తూ దేశవ్యాప్తంగా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో మహిళలు, యువత, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ దేశం అభివృద్ధి చెందుతోందని బీజేపీ నేతలు పేర్కొన్నారు.

అధికారం కోసం బీజేపీ ఎంతకైనా తెగిస్తుంది

12 మందిని 16 మందిగా మార్చి మెజారిటీని దొంగలించింది. ఇది ముమ్మాటికి పాల ఉత్పత్తిదారుల ఓట్లను దొంగలించడమే. తీర్పును కల్తీ చేయడమే. అధికారాన్ని కాపాడుకోవడానికి బీజేపీ ఎంతకైనా తెగిస్తోంది. రైతుల ఓట్లను దొంగిలించే వారిని రైతాంగం ఎప్పటికీ మరచిపోదు."13 స్థానాల్లో కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజారిటీ మరోవైపు, ఈ అంశంపై కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేడా చేసిన ఎక్స్? పోస్టు రాహుల్‌గాంధీ ట్యాగ్ చేశారు. అందులో, ఒక ఎన్నిక ముగిసిన తర్వాత, ఫలితం నచ్చలేదనే కారణంతో ప్రభుత్వం నిబంధనలను ఎలా మారుస్తుందని ఖేడా ప్రశ్నించారు. ప్రతిపాదిత మార్పులపై ఆయన మహారాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్య వ్యతిరేక నిర్ణయాన్ని, సహకార సంస్థల స్వయంప్రతిపత్తిని కాపాడటానికి తాము సుప్రీంకోర్టును ఆశ్రయిస్తున్నట్లు ఆయన ఎక్స్? పోస్టులో పేర్కొన్నారు."అక్టోబర్ 19న జరిగిన గోకుల్ డెయిరీ (కొల్హాపూర్ జిల్లా సహకార పాల ఉత్పత్తిదారుల సంఘం) ఎన్నికల్లో మొత్తం 25 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. అందులో కాంగ్రెస్ నాయకుడు సతేజ్ పాటిల్ నేతృత్వంలోని ప్యానెల్ 13 స్థానాలను గెలుచుకుని స్పష్టమైన మెజారిటీ దక్కించుకున్నారు. అధికార మహాయుతి (బీజేపీ కూటమి) ప్యానెల్ కేవలం 12 స్థానాలకే పరిమితమైంది. అయితే, ఎన్నికల ఫలితాలు వెలువడి రోజులు గడుస్తున్నప్పటికీ, ఎన్నికల సమావేశాలకు అవసరమైన 14 మంది డైరెక్టర్ల కోరం లేకపోవడంతో దాని ఛైర్మన్ పదవి ఖాళీగా ఉంది. మహాయుతి మద్దతు ఉన్న డైరెక్టర్లు గైర్హాజరై ఛైర్మన్ ఎన్నికను అడ్డుకున్న తర్వాత, నవంబర్ 10న తిరిగి ఎన్నికలు నిర్వహించాలని బాంబే హైకోర్టు ఆదేశించింది."– పవన్ ఖేడా, కాంగ్రెస్ సీనియర్ నేత'తీర్పును తారుమారు చేసే అవకాశం ఉంది'ఎన్నికైన బోర్డును సజావుగా పనిచేయనివ్వకుండా, మహారాష్ట్ర క్యాబినెట్ బుధవారం ఒక కొత్త ప్రతిపాదనకు ఆమోదం తెలిపిందని పవన్ ఖేడా ఆరోపించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకును మినహాయించి రూ. 500 కోట్లకు పైగా వార్షిక టర్నోవర్ ఉన్న సహకార సంస్థల మేనేజింగ్ కమిటీల్లో ఐదుగురు ప్రభుత్వ నామినేటెడ్ సభ్యులను నియమించాలని నిర్ణయం తీసుకుందన్నారు. ఇందులో నలుగురు సభ్యులకు ఓటు వేసే హక్కును కూడా కల్పించిందని పేర్కొన్నారు. దీని ద్వారా ఎన్నికల లెక్కలను మార్చి, పాల ఉత్పత్తిదారుల తీర్పును తారుమారు చేసే అవకాశం ఉందని ఆయన ఆరోపించారు.
ఇదిలా ఉండగా, సామాజిక సంక్షేమ పథకాల లబ్ధిదారులను గుర్తించేందుకు ఆధార్‌కు బదులుగా ఓటరు గుర్తింపు కార్డును ఉపయోగిస్తామని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ స్పందించింది. 'ఓట్ల చోరీ' అనేది కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు కథ 'హక్కుల చోరీ' అని పేర్కొంది. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ మాట్లాడుతూ, ఇకపై తమ మంత్రిత్వ శాఖ పరిధిలోని సంక్షేమ పథకాలు, ఆర్థిక ప్రయోజనాలను పొందాలంటే, బయోమెట్రిక్ ధ్రువీకరణతో పాటు ఓటరు గుర్తింపు కార్డు (జూ×జ) నంబర్ కూడా తప్పనిసరి అని పేర్కొన్నట్లు సమాచారం. అయితే, గత కొన్ని రోజులుగా కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పలుమార్లు ఇలాగే చెప్పారని, సంక్షేమ పథకాల లబ్ధిదారులను గుర్తించేందుకు ఆధార్ స్థానంలో ఓటరు గుర్తింపు కార్డును ఉపయోగిస్తామంటున్నారని కాంగ్రెస్ సీనియర్? నేత జైరాం రమేశ్? ఆరోపించారు. ఇది మోదీ ప్రభుత్వ అధికారిక విధానమేనా? అని ప్రశ్నించారు.

బీసీ సంఘాలకు

రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్

నిర్మాణాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సూచనల మేరకు బీసీ ఆత్మగౌరవ భవనాల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. గతంలో భూములు కేటాయించినప్పటికీ, కొన్ని పరిపాలనా, సాంకేతిక కారణాల వల్ల నిర్మాణాలు ముందుకు సాగలేదని గుర్తుచేశారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) సహకారంతో ఇప్పుడు ఆ అడ్డంకులన్నీ తొలగిపోయాయని చెప్పారు. స్థలాలను 'రెడీ-టు-కన్‌స్ట్రక్ట్' పద్ధతిలో లేఅవుట్లతో అభివృద్ధి చేశామని, ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసినందున కుల సంఘాలు తక్షణమే నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు.సంవత్సరంలోగా ఈ భవనాల నిర్మాణాలు పూర్తి చేసి బీసీ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. నిర్మాణాలకు అవసరమైన అన్ని అనుమతులను ఇంజనీరింగ్ విభాగం, హెచ్ఎండీఏ సమన్వయంతో 'సింగిల్ విండో' విధానంలో జాప్యం లేకుండా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణాల పురోగతిపై బీసీ సంక్షేమ శాఖ ప్రతినెలా సమీక్ష నిర్వహిస్తుందని తెలిపారు.బీసీ కుల సంఘాలకు కేటాయించిన ప్లాట్లను ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుందంటూ వస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని పొన్నం ప్రభాకర్ తేల్చిచెప్పారు. ఈ భూములు బలహీన వర్గాల ఆస్తులని, వాటిని ఏ ప్రభుత్వం వెనక్కి తీసుకోదని భరోసా ఇచ్చారు. కేటాయించిన నిధులతో నిర్దిష్ట సమయంలోగా భవనాలను పూర్తి చేయాల్సిన బాధ్యత ఆయా సంఘాలపై ఉందని, జాప్యం జరిగితే సంఘాల ప్రతినిధులనే జవాబుదారీ చేస్తామని హెచ్చరించారు.అన్ని బీసీ కుల సంఘాలు సమావేశాలు, జయంతులు, ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా హైదరాబాద్‌లో ఐదు ఎకరాల స్థలంలో ఒక సమగ్ర 'బీసీ భవన్' నిర్మించాలనే ప్రతిపాదనను కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రస్తావించారు.

గ్లోబల్ సమ్మిట్‌కు

చర్చించేలా చూడాలని దిశానిర్దేశం చేశారు.నర్సరీ నుంచి ఆక్స్‌ఫర్డ్ వరకు తెలంగాణ ఎడ్యుకేషన్‌ను ప్రతిబింబించేలా గ్లోబల్ సమ్మిట్‌లో చర్చించాలని ముఖ్యమంత్రి సూచించారు. నవంబరు 15వ తేదీ వరకు సమ్మిట్ ఏర్పాట్లపై ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌కి ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన..

రూ.2,100 కోట్లతో ఎంఎన్‌కేఎల్ఐఎస్ రెండో దశ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. రూ.1,410 కోట్లతో 223 బీటీ రహదారుల నిర్మాణ పనులను ప్రారంభించనున్నారు. కొడంగల్‌లో రూ.123 కోట్లతో వ్యవసాయ కళాశాల నిర్మాణానికి సంబంధించిన పనులకు శ్రీకారం చుట్టనున్నారు.రూ.118.80 కోట్లతో ఏర్పాటు చేసే 10 తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. కొడంగల్, కోస్గి, మద్దూరులో ఆధునిక బస్టాండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. పోలీస్ స్టేషన్లు, ఆస్పత్రులు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రారంభోత్సవాలకు హాజరుకానున్నారు. నవంబరు 9వ తేదీన హకీంపేటలో భారీ రైతు బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించనున్నారు. రైతు సభకు 10 జిల్లాల నుంచి సుమారు 50 వేల మంది రైతులు హాజరయ్యేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో తన మూడు రోజుల పర్యటనలో అభివృద్ధి పనులు, వ్యవసాయం, పరిశ్రమలు, మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

'ఆర్ఆర్ ట్యాక్స్' నిజమే అయితే చర్యలేవి?

మోదీ, అమిత్ షా ఆరోపిస్తున్నారని కేటీఆర్ అన్నారు. అలాంటప్పుడు ఆ వసూళ్లను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు తరచూ వస్తున్న మోదీ, అమిత్ షాలు ఈ అంశంపై బహిరంగంగా విమర్శలు చేయడం తప్ప, తదుపరి చర్యలు తీసుకోవడం లేదని వ్యాఖ్యానించారు.ఆర్ఆర్ ట్యాక్స్ వ్యవహారంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య అంతర్గత అవగాహన ఉందని కేటీఆర్ ఆరోపించారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై చర్యలకు ముందుకు రావడం లేదని విమర్శించారు. ఆరోపణలు చేయడం, రాజకీయంగా విమర్శలు గుప్పించడం తప్ప ఆ వసూళ్లపై విచారణ జరిపించేందుకు బీజేపీ నేతలు చొరవ చూపడం లేదని అన్నారు.'ఆర్ఆర్ ట్యాక్స్' అంశంపై ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ ఆరోపణలను తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం ఖండించింది. దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఈ అంశం రాజకీయ విమర్శలకు కేంద్రంగా మారింది. అయితే చదరపు అడుగుకు రూ.200 వసూలు చేస్తున్నారన్న కేటీఆర్ ఆరోపణపై స్వతంత్రంగా నిర్ధారితమైన ఆధారాలు ఈ కథనంలో ప్రస్తావించలేదు.

ఏపీ సీఎంఆర్ఎఫ్‌కు విట్ యూనివర్సిటీ

సమయంలో రాష్ట్ర ప్రజలకు అండగా నిలవడం తమ నైతిక బాధ్యత అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలు, విపత్తు సహాయం, సమాజ అభివృద్ధి కోసం విట్ సంస్థ నిరంతరం కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో విట్ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్లు డాక్టర్ శంకర్ విశ్వనాథన్, డాక్టర్ శేఖర్ విశ్వనాథన్, విట్-ఏపీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి పాల్గొన్నారు.

అయ్యప్ప సొసైటీపై సర్వే చేయాలి

టీడీఆర్ అక్రమ దందాలు తప్ప సీఎం రేవంత్‌కు మరేమీ కనిపించడం లేదని ఆమె విమర్శించారు. ఈ వ్యవహారంలో సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.అయ్యప్ప సొసైటీలో రిజిస్ట్రేషన్లు జరగవని, అక్కడ ఇళ్లు కొనుగోలు చేసి ప్రజలు నష్టపోవద్దని కవిత సూచించారు. గురుకుల ట్రస్ట్ భూములపై గతంలో తాము ఎన్నో ఉద్యమాలు చేశామని గుర్తుచేశారు. ఇదే సొసైటీలో నారాయణ, చైతన్య వంటి విద్యాసంస్థలు కూడా ఉన్నాయని ఆమె తెలిపారు. కేంద్ర మంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటనపైనా కవిత స్పందిస్తూ, ఆయన కేవలం రాజకీయాలు మాట్లాడి వెళ్లారని, రాష్ట్రంలోని కరవు పరిస్థితులపై స్పందించలేదని విమర్శించారు.

కాంగ్రెస్ సీఎంలను

అంటే కనీస గౌరవం లేదు, ప్రాంతీయ నేతలను ఢిల్లీ పెద్దలు అవమానిస్తున్నారు అంటూ బిజెపి, బిఆర్ఎస్ శ్రేణులు డిజిటల్ వేదికగా ప్రచారాన్ని హోరెత్తించాయి.

కావాలని అవమానించినట్లుగా లేని దృశ్యాలు

అయితే, ఈ విమర్శల వెనుక ఉన్న అసలు నిజా నిజాలను లోతుగా పరిశీలిస్తే.. ఇది అధిష్ఠానం చేసిన కావాలని అవమానం కాదని, భారీ స్థాయిలో జనాలు గుమిగూడినప్పుడు భద్రతా యంత్రాంగం వల్ల తలెత్తే కమ్యూనికేషన్ గ్యాప్ మరియు క్రౌడ్ మేనేజ్‌మెంట్ చిక్కులని స్పష్టమవుతోంది. ఢిల్లీ రక్షణ విభాగం , అగ్రనేతల జెడ్ ప్లస్ సెక్యూరిటీ సిబ్బంది ప్రాథమికంగా తమ ప్రొటోకాల్స్ ప్రకారమే నడుచుకుంటారు. తొక్కిసలాట జరిగే వాతావరణంలో వేదికపైకి లేదా గాంధీ కుటుంబ సభ్యుల చుట్టూ ఉన్న రక్షణ వలయంలోకి పరిమితికి మించి జనాలు నెట్టుకొచ్చినప్పుడు, సెక్యూరిటీ ఏజెంట్లు ఆ సమయంలో ముందెనకా చూడకుండా తోసివేస్తుంటారు. విషయం తీవ్రతను పసిగట్టిన డీకే శివకుమార్ స్వయంగా రంగంలోకి దిగి క్లారిటీ ఇచ్చారు. నన్ను ఎవరూ నెట్టివేయలేదు, విపక్షాలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నాయి. తీవ్రమైన రద్దీ కారణంగా రాహుల్ గాంధీ స్వయంగా నన్ను కాపాడేందుకు ముందుకొచ్చి వాహనం ఎక్కమన్నారు అంటూ ఆయన ఆ వార్తలను ఖండించారు. అలాగే, రేవంత్ రెడ్డి విషయంలోనూ స్థానిక పోలీసుల రక్షణ వలయం, ఢిల్లీ కేడర్ల తోపులాటల నడుమ భద్రతా సిబ్బంది వ్యవహరించిన శైలే దానికి కారణం తప్ప, కాంగ్రెస్ జాతీయ నాయకత్వం సీఎం రేవంత్‌ను తక్కువ చేసి చూపిందనడంలో ఎలాంటి వాస్తవం లేదని హస్తం శ్రేణులు స్పష్టం చేస్తున్నాయి.

సమస్యల వలయంగా

నోటీసుల విచారణ గడువు ఈనెల 26తో ముగియనుంది. నవంబరు 30న ఓటర్ల తుది జాబితా ప్రకటిస్తారు. తొలగించిన ఓటర్లలో చాలా మంది ఫారం-6ను అప్లై చేసుకోలేదు. దీనిపై ఎన్నికల సంఘం కూడా ఎటువంటి ప్రత్యేక డ్రైవ్ చేపట్టలేదు. దీంతో దాదాపు 71 లక్షల మంది ఓట్లు తొలగిపోయినట్లే. వీరిలో అర్హులైన ఓటర్లూ ఉండే అవకాశం కూడా లేకపోలేదు. పలు సంస్థలు నిర్వహించిన సర్వేలోనూ అర్హులై ఉండి, తొలగింపునకు గురైన ఓటర్ల దృష్టాంతాలు కూడా ఉన్నాయి

రిటైర్డ్ ఎస్సై ఓటు తొలగింపు

కరీంనగర్ పట్టణ కేంద్రానికి సమీపంలోని వావిలాలపల్లిలో సుమారు ముప్పై ఏళ్లుగా నివసిస్తున్న పుల్లయ్య కాంబ్లే ఓటును ఎస్?ఐఆర్? ప్రక్రియలో భాగంగా శాశ్వతంగా నివాసం మారినవారి జాబితాలో చేర్చి తొలగించారు. తాను ఎస్సైగా రిటైర్ అయిన తర్వాత 1983 నుంచి ఓటు వేస్తున్నట్లు పుల్లయ్య తెలిపారు. తమ కుటుంబ సభ్యుల ఓట్లన్నీ ఉన్నా, కేవలం తన ఓటు ఎలా తీసేస్తారు? అంటూ కాంబ్లే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆ బూత

ప్రజా అక్షరం న్యూస్ TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

పొగమంచు నేపథ్యంలో ప్రత్యేక వాహన తనిఖీలు

:- 220కి పైగా వాహనాల తనిఖీ
:- ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు 1.20 లక్షల జరిమానాలు



ప్రజా అక్షరం (ప్రతినిధి), రామగుండం,నవంబర్ 5 :- చలికాలం నేపథ్యంలో ఉదయం వేళల్లో పొగమంచు అధికంగా ఉండటంతో రహదారి ప్రమాదాల నివారణకు,వాహనదారుల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు .మంచిర్యాల,శ్రీ రాంపూర్,సీసీ నస్పూర్,కేతన పల్లి,మంచిర్యాల బైపాస్ రోడ్డు,గద్దెరగడి తదితర ప్రాంతాల్లో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహిస్తూ వాహనాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రాంగ్ పార్కింగ్ చేసిన లారీలు,ఇతర భారీ వాహనాలతో పాటు మొత్తం 220కి పైగా వాహనాలను తనిఖీ చేశారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని మొత్తం రూ.1,20,000 జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ చలికాలంలో పొగమంచు కారణంగా రహదారిపై దృశ్యమానత తగ్గి,ఎదురుగా వచ్చే వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. వాహనదారులు తమ వాహనాలకు రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు ఏర్పాటు చేసుకోవడంతో పాటు హెడ్‌లైట్లు ,టెయిల్ లైట్లు,ఇండికేటర్లు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని సూచించారు .పొగమంచు ఎక్కువగా ఉన్న సమయంలో వాహనాలను నెమ్మదిగా నడపాలని,ముందు వెళ్తున్న వాహనానికి తగినంత దూరం పాటించాలని, అతివేగానికి దూరంగా ఉండాలని సూచించారు.ముఖ్యంగా భారీ వాహనాల డ్రైవర్లు రహదారి పక్కన నిర్లక్ష్యంగా లేదా రాంగ్ పార్కింగ్ చేయకూడదని స్పష్టం చేశారు.వాహనం మరమ్మతులకు గురైనప్పుడు రహదారిపై ఇతర వాహనాలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని ఏసీపీ సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.ఈ తనిఖీల్లో రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు,మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హనన్,ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన సింగరేణి ఫుట్‌బాల్ పోటీలు

:- ఆర్జీ-1 ఢ 2 సంయుక్త జట్లు విజేత
:- విజేతలకు,రన్నరప్ జట్లకు ట్రోఫీ పథకాలను అందజేసిన ఆర్జి వన్ జిఎం డి.లలిత్ కుమార్





ప్రజా అక్షరం (ప్రతినిధి), రామగుండం,నవంబర్ 5 :- ?గోదావరిఖనిలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో డబ్ల్యూ ప్ ఎస్ ఢజి ఎ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన సింగరేణి కంపెనీ స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్ గురువారం వైభవంగా ముగిసింది. సింగరేణి పరిధిలోని 11 ఏరియాల జట్లు హోరాహోరీగా తలపడిన ఈ పోటీల ఫైనల్ మ్యాచ్‌లో ఆర్జీ-1 ఢ ఆర్జీ-2 సంయుక్త జట్టు విజేతగా నిలవగా మందమర్రి ఢ బెల్లంపల్లి జట్టు రన్నరప్‌గా నిలిచింది. ముగింపు వేడుకలకు రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు, రన్నరప్ జట్లకు ట్రోఫీలు, పతకాలు అందజేశారు.?ఈ సందర్భంగా జీఎం డి. లలిత్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వాన్ని మాత్రమే కాకుండా మానసిక స్థైర్యాన్ని,క్రమశిక్షణను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. సింగరేణిలోని 40 వేల మంది ఉద్యోగులకు ప్రతినిధులుగా నిలిచి క్రీడాకారులు అద్భుత ప్రతిభ చాటారని కొనియాడారు.సంస్థ సీఎండీ బుద్ధప్రకాష్, డైరెక్టర్ గౌతం పొట్రు క్రీడలను విశేషంగా ప్రోత్సహిస్తూ అవసరమైన నిధులు,వసతులు సమకూరుస్తున్నారని గుర్తుచేశారు.పనిలో ఎంత నిబద్ధతతో ఉంటామో, ఆటల్లోనూ అదే ఉత్సాహాన్ని చూపాలని,ఇక్కడ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జాతీయ స్థాయిలో కోల్ ఇండియా పోటీల్లో పాల్గొని సంస్థ పతాకాన్ని ఎగురవేయాలని ఆకాంక్షించారు.? ఈ కార్యక్రమంలో ఆర్జీ-1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్,క్వాలిటీ జీఎం వెంకటరమణ,సేఫ్టీ జీఎం మల్లయ్య,రెస్క్యూ జియం శ్రీనివాస్ రెడ్డి,ఎస్వో టు జీఎం చంద్రశేఖర్,ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ రంగు శ్రీనివాస్, ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు క్రాంతి కుమార్, మల్లేష్,సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్ స్పోర్ట్స్ గౌరవ కార్యదర్శి హనుమంతరావు,సేవా ప్రతినిధులు బీనాసింగ్,రజిత, మణి,భాస్కరి లేడీస్ క్లబ్ కార్యదర్శి శిరీష,అధికారులు చిలుక శ్రీనివాస్,వర ప్రసాద్, జితేందర్ సింగ్,స్పోర్ట్స్ సూపర్‌వైజర్లు నరేందర్ రెడ్డి, అశోక్, శ్రీనివాస్, పోసనెట్ గాండ్ల రాజయ్య,తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ రిఫరీలు విజయ్‌కుమార్, రేవంత్,వంశీ,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన తహశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన దౌల్తాబాద్ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు.



దౌల్తాబాద్, నవంబర్ 5 (ప్రజా అక్షరం) మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ ఉదయశ్రీని గురువారం గ్రామ సర్పంచ్ ముచ్చమర్రి అనురాధరమేష్ ఆధ్వర్యంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌కు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. అనంతరం గ్రామ అభివృద్ధి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, రెవెన్యూ సంబంధిత అంశాలు, మండల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై తహశీల్దార్‌తో పరస్పరం చర్చించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యేలా రెవెన్యూ, గ్రామపంచాయతీ శాఖలు సమన్వయంతో పనిచేయాలని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో గ్రామ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది ఉపసర్పంచ్ ఆది బాలకృష్ణ, పాలకవర్గ తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్ నుంచి సిద్దిపేటకు నూతన బస్సు సర్వీసు ప్రారంభం.

ప్రజలకు, విద్యార్థులకు, ఉద్యోగులకు ఎంతో ప్రయోజనం.



దౌల్తాబాద్, నవంబర్ 5(ప్రజా అక్షరం) మండల కేంద్రమైన దౌల్తాబాద్ గ్రామ ప్రజల సౌకర్యార్థం దౌల్తాబాద్ నుంచి సిద్దిపేటకు నూతన బస్సు సర్వీసును గురువారం ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ ముచ్చమర్రి అనురాధరమేష్ ఆధ్వర్యంలో ఈ బస్సు సర్వీసును ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దౌల్తాబాద్ నుంచి సిద్దిపేటకు నూతన బస్సు సర్వీసు అందుబాటులోకి రావడం మండల ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, నిత్యం వివిధ పనుల నిమిత్తం సిద్దిపేటకు వెళ్లే ప్రయాణికులకు ఈ బస్సు సేవ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజల రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతన బస్సు సర్వీసు ప్రారంభించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆది బాలకృష్ణ, పాలకవర్గ సభ్యులు వంశీ, లక్ష్మి చందర్, బీఆర్ఎస్ నాయకులు నరేష్, పవన్, నర్సింహులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి.





దౌల్తాబాద్,నవంబర్ 5(ప్రజా అక్షరం) రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్, వైస్ చైర్మన్ మద్దెల స్వామి సూచించారు. దౌల్తాబాద్, సూరంపల్లి, లింగరాజుపల్లి, గువ్వలేగి, గోవిందాపూర్, ఉప్పరపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, ఐకేపీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర అందేలా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలనిపనిచేయాలని సూచించారు. రైతులకు ప్రభుత్వం తెలిపారు. ధాన్యం తూకం, నాణ్యత పరిశీలన, కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. వరి కోతలు పూర్తయిన వెంటనే రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని దౌల్తాబాద్ తహశీల్దార్ ఉదయశ్రీ, ఎంపీడీవో సయ్యద్ గఫూర్ ఖాద్రి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి, మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు ముచ్చమర్రి అనురాధ రమేష్, ప్రకాశ్,అల్లి శేఖర్ రెడ్డి, ఉప్పల దాసు, జాంగీరవ్వ, ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రశాంత్ గౌడ్,ఐకేపీ సిబ్బంది,స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

దుంపలపల్లి గ్రామ ఆర్వీల అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలి.

సంఘాల డబ్బులు, వడ్ల కొనుగోలు కేంద్రం కమిషన్ నిధుల దుర్వినియోగంపై మహిళా సంఘ సభ్యుల ఆరోపణ.



దుబ్బాక నవంబర్ 5(ప్రజా అక్షరం) దుబ్బాక మండలంలోని దుంపలపల్లి గ్రామానికి చెందిన నాలుగు, ఐదో వార్డుల మహిళా సంఘాల డబ్బులు, వడ్ల కొనుగోలు కేంద్రం ద్వారా వచ్చిన కమిషన్ డబ్బుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులైన గ్రామ ఆర్వీలను వెంటనే విధుల నుంచి తొలగించాలని మహిళా సంఘాల సభ్యులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు మాట్లాడుతూ.. తమ సంఘాలకు సంబంధించిన డబ్బులతో పాటు వడ్ల కొనుగోలు కేంద్రం నుంచి వచ్చిన కమిషన్ నిధుల లెక్కల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. గత వారం రోజులుగా నిధులకు సంబంధించిన లెక్కలు చెప్పాలని ఆర్వీలను కోరుతున్నప్పటికీ సరైన వివరాలు ఇవ్వకుండా తప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు పీడీ హనుమంతరెడ్డి, సీసీ రేణుక దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు స్పందన లేదని తెలిపారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి అధికారులు మద్దతుగా నిలుస్తున్నారని మహిళా సంఘాల సభ్యులు ఆరోపించారు.జిల్లా కలెక్టర్ స్పందించి ఈ వ్యవహారంపై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టాలని, సంఘాల నిధులకు సంబంధించిన పూర్తి లెక్కలను బహిర్గతం చేయించాలని కోరారు. నిధుల దుర్వినియోగం జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు సంబంధిత ఆర్వీలను వెంటనే తొలగించాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. తమకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాల సభ్యులు కోరారు.

ప్రజా అక్షరం న్యూస్ TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

నూతన తహశీల్దార్ ఉదయశ్రీకి రేషన్ డీలర్ల సన్మానం.



దౌల్తాబాద్, నవంబర్ 5 (ప్రజా అక్షరం) దౌల్తాబాద్ మండల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఉదయశ్రీని మండలంలోని రేషన్ డీలర్లందరూ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రేషన్ డీలర్లు నూతన తహశీల్దార్‌కు అభినందనలు తెలియ జేస్తూ, మండలంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ సరుకుల పంపిణీ, లబ్ధిదారులకు అందిస్తున్న సేవలు తదితర అంశాలపై పరస్పరం చర్చించారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు లక్ష్మణ్, ఆది మహేష్, శేఖర్‌రెడ్డి, చంద్రమౌళి, నాగభూషణం, మల్లేష్, స్వామి, అన్నపూర్ణ, నర్సింలు, సాయిలు, రాజురెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన తహశీల్దార్‌ను సన్మానించిన ఉపసర్పంచుల ఫోరం



దౌల్తాబాద్, నవంబర్ 5(ప్రజా అక్షరం) దౌల్తాబాద్ మండల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఉదయశ్రీని మండల ఉపసర్పం చుల ఫోరం అధ్యక్షుడు గడ్డం నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు శు భాకాంక్షలు తెలియజేశారు.
అనంతరం మండల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి రెవెన్యూ శాఖ తరఫున పూర్తి సహకారం అందించాలని తహశీల్దార్‌ను కోరారు. ప్రజలకు రెవెన్యూ సేవలు సులభంగా అందేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జహీర్, ఉపసర్పంచుల ఫోరం గౌరవ అధ్యక్షుడు నాగరాజు, ఫోరం జిల్లా నాయకుడు ఆది బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బిజేపీ మండల నూతన కమిటీలో పలువురికి కీలక బాధ్యతలు.

యువజన అధ్యక్షుడిగా బండి రాజు, సోషల్ మీడియా కన్వీనర్‌గా నరేందర్.



దౌల్తాబాద్ నవంబర్ 5(ప్రజా అక్షరం) భారతీయ జనతా పార్టీ దౌల్తాబాద్ మండలంలో నూతన నియామకాలు చేపట్టారు. మండల పార్టీ అధ్యక్షుడు దేవుడి లావణ్య నరసింహారెడ్డి పార్టీ బలోపేతం, సంస్థాగత విస్తరణలో భాగంగా పలువురికి కీలక బాధ్యతలు అప్పగిస్తూ నియామకాలు చేపట్టారు. ఈ సందర్భంగా బండి రాజును బీజేపీ మండల యువజన అధ్యక్షుడిగా, బలవంతుల నరేందర్‌ను సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా, శివోల్లా స్వామినాథ్‌ను మండల ప్రధాన కార్యదర్శిగా, కౌడ నరేష్‌ను ఓబీసీ మండల అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన నాయకులు పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని మండల అధ్యక్షుడు సూచించారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి నూతన నియామకాలు పొందిన వారు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతన తహశీల్దార్ ఉదయశ్రీని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు.



దౌల్తాబాద్ నవంబర్ 5(ప్రజా అక్షరం)దౌల్తాబాద్ మండల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఉదయశ్రీని బీజేపీ దౌల్తాబాద్ మండల ప్రధాన కార్యదర్శి కురుమ గణేష్, ఓబీసీ మండల అధ్యక్షుడు తుమ్మల గణేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.అనంతరం మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, రెవెన్యూ శాఖకు సంబంధించిన అంశాలు, గ్రామాల అభివృద్ధి తదితర విషయాలపై చర్చించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సేవలను సమర్థవంతంగా అందించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు నూతన తహశీల్దార్‌కు శు భాకాంక్షలు తెలిపారు.

చందా రికవరీ పై తప్పుడు ప్రచారం



సీఐటీయూ,హెచ్ఎంఎస్ ల తీరును ఖండించిన మడ్డి ఎల్లా గౌడ్

ప్రజా అక్షరం (ప్రతినిధి), రామగుండం,నవంబర్ 5 :- సింగరేణిలో రూ.50 చందా రికవరీని నిలిపివేయాలని సీఐటీయూ యాజమాన్యానికి లేఖ రాయడాన్ని ఏఐటీయూసీ తీవ్రంగా ఖండించింది.గురువారం గోదావరిఖని తీవ్రంగా ఖండించింది.గురువారం భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటీయూసీ కార్యక ర్తల సమావేశంలో ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,బ్రాంచ్ కార్యదర్శి రంగు శ్రీను మాట్లాడారు.గుర్తింపు సంఘంగా గెలిచిన ఏ యూనియన్ కైనా మళ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేంత వరకు చందా రికవరీ ఉంటుందని,ఈ విషయం తెలియకపోవడం సిగ్గుచేటని అన్నారు.గతంలో టీబీజీకేఎస్, ఐఎన్టీయూసీ, హెచ్ఎంఎస్ లకు చందా రికవరీ కాలేదా అని ప్రశ్నించారు.కార్మికులు సంతోషంగా చందా ఇస్తున్నారని,దీనిని నిలిపివేయాలని కోరడం కార్మిక వ్యతిరేక చర్య అని పేర్కొన్నారు.సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపిం చారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకు లు సిద్దమల్ల రాజు,పొన్నాల వెంకటయ్య, కారం పూరి వెంకన్న, బలుసు రవి,దాసరి అనిల్, ప్రకాష్,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్దిర్యాలలో వరి పంట కోత ప్రయోగాలు



ప్రజా అక్షరం (ప్రతినిధి), రామగుండం,నవంబర్ 5 :- వరి పంట దిగుబడిని శాస్త్రీయ పద్ధతిలో అంచనా వేసేందుకు జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) ఆధ్వర్యంలో గురువారం మద్దిర్యాల గ్రామంలో పంట కోత ప్రయోగాలు నిర్వహించారు.గ్రామానికి చెందిన రైతు మల్క వేణు వ్యవసాయ భూమిలో సర్వే నంబర్ 74, 120/4 లో ఎంపిక చేసిన వరి పంట పొలంలో నిర్ణీత విస్తీర్ణంలో రెండు పంట కోత ప్రయోగాలు నిర్వహించారు.ఈ ప్రయోగాల్లో ప్రయోగం--1లో 15.690 కిలోలు,ప్రయోగం--2లో 18.250 కిలోల దిగుబడి నమోదైంది.ఈ పంట కోత ప్రయోగాలు అంతర్గాం మండల ఎంపీ డిఎస్ ఓ శైలజ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఓ కన్సల్టెంట్ బంగారి రవీందర్ పర్యవేక్షణలో నిర్వహిం చబడ్డాయి.ఈ సందర్భంగా పంట కోత ప్రయోగాల ప్రాధాన్యతను వివరిస్తూ,పంటల దిగుబడి వివరాలను కచ్చితంగా అంచనా వేయడం ద్వారా వ్యవసాయ అంచనా వేయడం ద్వారా వ్యవసాయఉత్పత్తుల గణాంకాల .శాస్త్రీయ విధానంలో నిర్వహించే ఈ రూపకల్పనకు, ప్రభుత్వ వ్యవసాయ విధానాల ప్రయోగాలు రైతుల పంట దిగుబడి ప్రణాళికకు అవసరమైన విశ్వసనీ యమైన అంచనాలకు,వ్యవసాయ రంగ అభివృద్ధికి సమాచారాన్ని సేకరించవచ్చని తెలిపారు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.

దీపావళి

మాలిన్య గుణతిమిర భా
వాలమనుజులుమడియగ యువజనుల తోడన్
బాలలు వయోధికులు దీ
పాలను వెలిగించిన మహిపాపముతొలగున్.

పర సతుల తలచు కీచక
నరకజరాసంధ రావణ సుయోధనులున్
దురిత మునన్ చితి నొరిగిన
ధరణిన్ దీపావళి శుభదాయక మొప్పున్.

వాకిట విరిసిన ప్రమిదలు
వేకువ గనుదరినిజేరి వెతలను బాపన్
చీకటి వెలుగుల మయమగు
శ్రీకర మౌజీవనంబు సేమమునొందున్.

రాకుమార
గోదావరిఖని,పెద్దపల్లి జిల్లా
9550184758



గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ మిస్సింగ్ కేసు నమోదు

రాజన్న సిరిసిల్ల జిల్లా/గంభీరావుపేట /నవంబర్ 5(ప్రజా అక్షరం)గంభీరావుపేట్ మండలం గోరంటాల గ్రామానికి చెందిన బందెల నవిత వయసు 29 సంవత్సరాలు తన భర్త ప్రశాంత్ తో చిన్న గొడవ పడి కొడుకు హిమన్ను (15నెలలు) ను మంగళవారం ఉదయం గంటలకు ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతిక ినప్పటికీ ఆచూకీ లభించలేదు.ఈ విషయమై భర్త ఫిర్యాదు మేరకు గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యులు వెతిక ినప్పటికీ ఆచూకీ ఈరోజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. కుటుంబ సభ్యులుమిస్సైన మహిళ ఆచూకీ తెలిసిన వారు గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌ను లేదా సంబంధిత పోలీసు అధికారులను సంప్రదించగలరనిస్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు.



మరణించిన బిఆర్ఎస్ నాయకుని కుటుంబానికి 31,000 వేల ఆర్థిక సహాయం..

చిట్యాల,నవంబర్ 5 (ప్రజా అక్షరం ప్రతినిధి):
చిట్యాల పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు చిత్రగంటి ప్రవీణ్ అనారోగ్యంతో మరణించాడు. ఆయన దశదినకర్మ కార్యక్రమంలో చిట్యాల పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం చిట్యాల బిఆర్ఎస్ పార్టీ తరఫున సమీకరించిన 31,000/- ముప్పై ఒక్క వెయ్యి రూపాయలు) ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి,2 వ వార్డు కౌన్సిలర్ ఎస్.కె షబానా అజీముద్దీన్, 10 వ వార్డు కౌన్సిలర్ నిమ్మనగోటి శ్రీనివాస్, జిట్ట బొందయ్య, బొబ్బల శివశంకర్ రెడ్డి, ఆగు అశోక్, రుద్రవరం యాదయ్య బొలుగూరి సైదులు, ఆవుల ఆనంద్, జిట్ట శేఖర్, సాయి రెడ్డి ప్రతాప్ రెడ్డి, పోకల రాములు, కూనూరూ శంకర్, జమాండ్ల చందు, తోటకూరి అనిల్, తదితరులు పాల్గొన్నారు



ప్రజా అక్షరం న్యూస్
TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

బీజేపీ - మోడీ పాలనకు వ్యతిరేకంగా పోరాడుదాం

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్



ప్రజా అక్షరం (ప్రతినిధి), రామగుండం,నవంబర్ 5 :- స్థానిక ఎన్టీపీసీ పార్టీ కార్యాలయంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో కమ్యూనిస్టు విప్లవోద్యమ అమరవీరుల సంస్మరణ సభ జరిగింది.పార్టీ జిల్లా నాయకురాలు కోడిపుంజుల లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సభలో పార్టీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడారు. ప్రజల విముక్తి కోసం,భూమి, భుక్తి కోసం ప్రాణాలర్పించిన విప్లవ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు .1967 నక్సల్బరీ ఉద్యమం నుంచి శ్రీకాకుళం, గోదావరి లోయ, ఖమ్మం,వరంగల్,కరీంనగర్, ఆదిలాబాద్ ప్రాంతాల్లో ఎందరో విప్లవకారులు త్యాగం చేశారని తెలిపారు.మోడీ నాయకత్వం లోని బీజేపీ పాలన ప్రజాస్వామ్యానికి, లౌకిక విలువలకు,రాజ్యాంగ హక్కులకు సవాలుగా మారిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగించడం ,కార్మిక చట్టాల మార్పులు,రైతాంగ సమస్యల నిర్లక్ష్యంతో సామాన్యుల జీవితాలు భారంగా మారాయని అన్నారు.మతం పేరుతో విభజన సృష్టిస్తూ ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్నారని ఆరోపించారు.అమరవీరులు కలలుగన్న దోపిడీ, అసమానతలు లేని సమసమాజ నిర్మాణం కోసం, బీజేపీ – మోడీ ప్రజావ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గూడూరి వైకుంఠం,ఈసంపల్లి రాజేందర్, ఆడెపు శంకర్,మార్తా రామన్న, కోడి పుంజుల లక్ష్మి,ధర్మాజీ నరసయ్య,తీగుట్ల రాములు, కలువల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఎర్ర స్వామి సాయం



రాజాపేట నవంబర్ 5 (ప్రజా అక్షరం): రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన బడే కరుణాకర్ ఇటీవల మరణించగా దశదిన సందర్భంగా గురువారం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర స్వామి ఎమ్మార్పీఎస్ కుటుంబ సభ్యులతో కలసి హార్దిక సాయం అందజేసి పరామర్శించారు.

అక్రమంగా మద్యం నిల్వచేసిన వ్యక్తిపై కేసు

రాజాపేట, నవంబర్ 5(ప్రజా అక్షరం): రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో అక్రమంగా మద్యం నిల్వచేసిన ఓ వ్యక్తిపై ఎక్సైజ్ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. అక్రమంగా మద్యం నిల్వచేసిన ఓ వ్యక్తిపై ఎక్సైజ అక్రమంగా మద్యం నిల్వచేసిన ఓ వ్యక్తిపై ఎక్సైజ ఆలేరు ఎక్సైజ్ స్టేషన్ పోలీసులు బేగంపేటలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా నిబంధనలకు విరుద్ధంగా ఓ ఇంట్లో మద్యం నిల్వలు ఉండడంతో వాటిని సీజ్ చేసి సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఆలేరు ఎక్సైజ్ పోలీసులు చెప్పారు.

ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు



రాజాపేట నవంబర్ 5(ప్రజా అక్షరం): రాజాపేట మండల కేంద్రంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నగర సంకీర్తన సాగింది. ఆలయ ప్రధాన అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మర్కుకుక్ శ్రీ బావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఉదయం శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభమైన నగర సంకీర్తన గ్రామంలో ప్రధాన వీధుల గుండా సాగింది పుట్ట హనుమాన్ ఇతర దేవాలయాలను దర్శించుకుంటూ హరే రామ హరే కృష్ణ నామ జపంతో సంకీర్తన గావించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బోగ జ్ఞానేందర్, నాళ్ల శేఖర్, బిర్రు శ్రీనివాసులు, కోనూరు భిక్షపతి, చామకూర అరుణ, కోటోజు పరమేశ్వరి, ఉప్పల రమేష్ తదితరులు ఉన్నారు. సామూహికంగా శ్రీ భావానంద అష్టకం పఠించారు.

లక్ష్మణ్ గౌడ్ కుటుంబాన్ని ఆదుకున్న ప్రభుత్వ విప్ వేముల వీరేశంకు కృతజ్ఞతలు

కూనూరు సంజయ్ దాస్ గౌడ్



చిట్యాల, నవంబర్ 5 (ప్రజా అక్షరం ప్రతినిధి): జనగామ జిల్లా బచ్చన్నపేట మండలానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు లక్ష్మణ్ గౌడ్ ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర బాధాకరమని తెలంగాణ మలిదశ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.లక్ష్మణ్ గౌడ్ కుటుం బాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించి, రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు, కుటుం బంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని, పిల్లల చదువుల బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని హామీ ఇవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సంజయ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ, లక్ష్మణ్ గౌడ్ కుటుంబాన్ని ఆదుకునేందుకు చొరవ చూపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ విప్ వేముల వీరేశంకు తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలోని ఇతర తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.లక్ష్మణ్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి తమ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సంజయ్ దాస్ గౌడ్ పేర్కొన్నారు.

జాతీయ స్థాయి యోగా పోటీల్లో ఓక్ట్రీ స్కూల్ విద్యార్థుల పతకాల పంట:



నలగొండ,నవంబర్ 5 (ప్రజా అక్షరం ప్రతినిధి): జాతీయ స్థాయి యోగా పోటీల్లో నల్గొండకు చెందిన ఓక్ట్రీ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటుకున్నారు. తమిళనాడు రాష్ట్రం చెన్నై నగరంలో నవంబర్ 1న ఇండియన్ హఠ యోగా ఫెడరేషన్ (×న్ఫీ) ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి యోగా పోటీల్లో పాల్గొని బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించారు.ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన ఎం. హైందవి (8వ తరగతి) బంగారు పతకం, టి.హెచ్. చతుర్వ కుషాల్ (5వ తరగతి) వెండి పతకం, ఎం. వేదాంత్ (6వ తరగతి) కాంస్య పతకం సాధించి పాఠశాలకు, జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.విజేతలైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి హనుమంతరెడ్డి, డైరెక్టర్లు గడ్డం మంగారెడ్డి, యదుల్ల సునీల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించారు. విద్యతో పాటు క్రీడలు, యోగాలోనూ విద్యార్థుల ప్రతిభను వెలికితీసేలా ప్రోత్సహిస్తున్నామని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. విద్యార్థులు సాధించిన విజయాలు ఇతరులకు స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడింది.

మలిదశ ఉద్యమకారుల హౌస్ అరెస్ట్



చిట్యాల, నవంబర్ 5 (ప్రజా అక్షరం ప్రతినిధి): తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంద వేణుగోపాల్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారుల హక్కులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడుతున్న నాయకులను అడ్డుకోవడం సరైంది కాదని పేర్కొన్నారు. పోలీసుల ద్వారా ఉద్యమకారుల ఇళ్ల వద్దకు వెళ్లి భయభ్రాంతులకు గురిచేయడం, శాంతియుత నిరసన తెలిపే హక్కును కాలరాయడమేనని మంద వేణుగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలకు ఉద్యమకారులు భయపడరని, ప్రభుత్వం వెంటనే స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ అక్షాన్ష్ యాదవ్



ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలి మోటకొండూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ

మోటకొండూరు/నవంబరు 5(ప్రజా అక్షరం):– యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ మోటకొండూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, రిజిస్టర్లు, కేసుల వివరాలు, వివిధ విభాగాల పనితీరును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి, స్టేషన్ నిర్వహణపై సమీక్షించి సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల మెరుగైన సేవలు అందిస్తూ, సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల నియంత్రణకు సమర్థవంతంగా కృషి చేయాలని, శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమ త్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో మోటకొండూరు ఎస్‌హెచ్ఓ బి. కుమారస్వామి, ఏఎస్ఐ ప్రకాష్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



చిట్యాల,నవంబర్ 5 (ప్రజా అక్షరం ప్రతినిధి): చిట్యాల మండలం చిన్నకాపర్తి, అరేగూడం, పెద్దకాపర్తి గ్రామాల్లో వెలిమినేడు పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, పెద్ద కాపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం, చిన్న కాపర్తి సర్పంచ్ అవుల సుందర్ యాదవ్, తాసిల్దార్ విజయ్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి నరసింహ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి,డైరెక్టర్లు పిసాటి భీష్మారెడ్డి, గంగాపురం భాస్కర్, ఎదుళ్ల అజిత్ రెడ్డి, మురళ గోపయ్య, పిఎసిఎస్ సీఈవో బొంతల రాజిరెడ్డి, ఏవో గిరిబాబు, కాంగ్రెస్ నాయకులు నర్రా మోహన్ రెడ్డి, రాచమల్ల జనయ్య , రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా అక్షర న్యూస్
TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయడంలో శాతవాహన విశ్వవిద్యాలయం అధికారుల నిర్లక్ష్యం!



అడిగిన సమాచారానికి సమాధానం లేదు.. అసంపూర్తి సమాచారంతో కాలయాపన.. సమాచార కమిషన్ ఆదేశాలకూ స్పందన కరువు!



కరీంనగర్,నవంబర్ 05(ప్రజా అక్షరం): శాతవాహన విశ్వవిద్యాలయంలో సమాచార హక్కు చట్టం -- 2005 అమలు తీరు తీవ్ర ఆందోళన కలిగిస్తోందని సామాజిక కార్యకర్త అనిల్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సమాచార హక్కు చట్టం కింద తాను కోరిన సమాచారాన్ని పూర్తిస్థాయిలో అందించకుండా, అసంపూర్తి సమాధానాలు ఇస్తూ అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. సమాచార కమిషన్ ఆదేశాలు ఉన్నప్పటికీ పూర్తి సమాచారం అందించడంలో జాప్యం చేయడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.ప్రజలకు సమాచారం అందించాల్సిన అధికారులే చట్టబద్ధంగా కోరిన సమాచారాన్ని పూర్తిస్థాయిలో అందించకుండా అసంపూర్తి సమాధానాలతో కాలయాపన చేయడం, సమాచార కమిషన్ ఆదేశాలను సైతం సకాలంలో అమలు చేయకపోవడం ప్రజాస్వామ్య పారదర్శకతకు విఘాతమని పేర్కొన్నారు.సమాచార హక్కు చట్టం అనేది ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ సంస్థల్లో పార దర్శకత, జవాబుదారీతనం పెంపొందించడానికి రూపొందించిన కీలకమైన చట్టమని, అలాంటి చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సామాన్య పౌరులకు న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. కావున రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, ఉన్నత విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి శాతవాహన విశ్వవిద్యాలయంలో సమాచార హక్కు చట్టం అమలు తీరుపై సమగ్ర విచారణ జరిపించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారుల బాధ్యతను నిర్ధారించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అనిల్ కుమార్ డిమాండ్ చేశారు.అదేవిధంగా సమాచార కమిషన్ ఆదేశాలను తక్షణమే అమలు చేయించి, ¬× దరఖాస్తుల్లో కోరిన పూర్తి సమాచారాన్ని దరఖాస్తుదారులకు అందించాలని కోరారు.

ఆధ్యాత్మికతతోనే మనిషికి ప్రశాంతత

ఎమ్మెల్సీకి భద్రాచల కార్తీకమాస పూజల ఆహ్వానంరామకోటి రామరాజు అధ్యాత్మిక సేవల గురించి ప్రశంశఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి



గజ్వేల్ నవంబర్ 5(ప్రజా అక్షరం): భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించనున్న కార్తీకమాస ప్రత్యేక పూజల ఆహ్వాన పత్రికను ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డికి గురువారం భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ భద్రాచలం రామయ్య పూజలకు ఆహ్వానం అందడం ఎంతో సంతోషంగా ఉందని, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి భక్తుడిలో రామనామ స్మరణను పెంపొందిస్తూ, రామకోటి రచన ద్వారా ఆధ్యాత్మిక మార్గంలో నడిపిస్తున్న రామకోటి రామరాజు కృషి అభినందనీయమన్నారు. భద్రాచలం రామయ్య కల్యాణానికి తెలంగాణ నుంచి కోటి తలంబ్రాలు సమర్పించడం రామభక్తికి గొప్ప నిదర్శనమని పేర్కొన్నారు.

చలికాలంలో వ్యాయామం చేసే ముందు ఏ ఆహారం అయితే ఉత్తమం.. నిపుణులు ఏం సూచిస్తున్నారు..?



చలికాలంలో వ్యాయామం చేసే ముందు ఏ ఆహారం అయితే ఉత్తమం.. నిపుణులు ఏం సూచిస్తున్నారు..?చలికాలంలో ఉదయం నిద్రలేచి వ్యాయామశాలకు వెళ్లడం కొంత కష్టంగా అనిపిస్తుంది. వ్యాయామానికి ముందు త్వరగా శక్తి రావాలనే ఉద్దేశంతో కొందరు కెఫీన్ కలిగిన పానీయాలు తీసుకుంటే, మరికొందరు సహజమైన పానీయాలను ఎంచుకుంటారు. అయితే వ్యాయామానికి సిద్ధం కావడానికి ఉత్ప్రేరకాలు కలిగిన ప్రత్యేక పానీయాలు తప్పనిసరి కాదు. అరటిపండు, పాలు, కొబ్బరినీళ్లు, పండ్ల రసం, ఓట్స్‌తో తయారుచేసిన పానీయాలు శరీరానికి ద్రవాలతోపాటు అవసరమైన పోషకాలను అందిస్తాయి. అయినప్పటికీ, ఏ సహజ పానీయం తాగినా వెంటనే శక్తి వస్తుందని చెప్పలేం. తగినంత నిద్ర, సమతుల ఆహారం, క్రమం తప్పని వ్యాయామం కూడా అంతే ముఖ్యం. చలికాలంలో వ్యాయామానికి ముందు తీసుకోదగిన ఏడు సహజ పానీయాల గురించి పోషకాహార నిపుణులు వివరించారు. గోరువెచ్చని నీటిలో నిమ్మరసం, అరటి పండు స్మూతీ.. చలికాలంలో చల్లని నీరు తాగడం ఇష్టం లేనివారికి నిమ్మరసం కలిపిన గోరువెచ్చని నీరు మంచి ఎంపిక. వ్యాయామ సమయంలో శరీర పనితీరు సక్రమంగా ఉండేందుకు తగినంత నీరు అవసరం. నిమ్మరసం నీటికి రుచిని అందిస్తుంది. వ్యాయామానికి 15 నుంచి 30 నిమిషాల ముందు తీసుకోవచ్చు. అలాగే శారీరక శ్రమ సమయంలో శరీరానికి అవసరమైన శక్తిని అందించే ముఖ్యమైన పోషకం పిండి పదార్థాలు. అరటిపండులో ఇవి సమృద్ధిగా ఉంటాయి. కొన్ని గంటలుగా ఆహారం తీసుకోకపోయినా, ఎక్కువ శ్రమతో కూడిన వ్యాయామం చేయబోతున్నా అరటిపండు స్మూతీ ఉపయోగపడుతుంది. ఒక పండిన అరటిపండును 200 నుంచి 250 మిల్లీలీటర్ల పాలతో కలిపి మిక్సీలో వేసి తయారు చేసుకోవచ్చు. అవసరమైతే కొద్దిగా నీరు కలుపుకోవచ్చు. అదనంగా చక్కెర లేదా పాకం వేయాల్సిన అవసరం లేదు. పూర్తిస్థాయి స్మూతీ తాగిన తర్వాత వ్యాయామానికి 60 నుంచి 90 నిమిషాల సమయం ఇవ్వడం మంచిది.కొబ్బరి నీళ్లు, బీట్‌రూట్ రసం..కొబ్బరినీళ్లలో నీటితో పాటు పొటాషియం వంటి ఎలక్ట్రోలైట్లు ఉంటాయి. వ్యాయామానికి ముందు తేలికపాటి రుచితో కూడిన పానీయం కావాలనుకునేవారికి ఇది ఒక ఎంపిక. కొంతమేర పిండి పదార్థాల ను కూడా అందిస్తుంది. చక్కెర కలపని కొబ్బరినీళ్లను చిన్న గ్లాసు తీసుకోవచ్చు. వ్యాయామానికి 30 నుంచి 60 నిమిషాల ముందు తాగవచ్చు. ఉదయం వ్యాయామం చేసేవారు కడుపు నిండుగా ఉండే పానీయం కోరుకుంటే ఓట్స్ స్మూతీని ఎంచుకోవచ్చు. 20 నుంచి 30 గ్రాముల ఓట్స్‌ను 200 నుంచి 250 మిల్లీలీటర్ల పాలతో కలిపి మిక్సీలో వేసుకోవాలి. అదనపు రుచి, పిండి పదార్థాల కోసం సగం అరటిపండు కూడా కలుపకోవచ్చు. వ్యాయామానికి 60 నుంచి 120 నిమిషాల ముందు దీన్ని తీసుకోవచ్చు. బీట్‌రూట్‌లో సహజంగా ఉండే నైట్రేట్ల కారణంగా క్రీడాకారుల ఆహారంలో దీనికి ప్రత్యేక స్థానం ఉంది. శరీరంలో ఈ నైట్రేట్లు నైట్రిక్ ఆక్సైడ్‌గా మారతాయి. ఇది సహజ పానీయం తాగినా వెంటనే శక్తి వస్తుందని చెప్పలేం. తగినంత నిద్ర, సమతుల ఆహారం, క్రమం తప్పని వ్యాయామం కూడా అంతే ముఖ్యం. చలికాలంలో వ్యాయామానికి ముందు తీసుకోదగిన ఏడు సహజ పానీయాల గురించి పోషకాహార నిపుణులు వివరించారు. గోరువెచ్చని నీటిలో నిమ్మరసం, అరటి పండు స్మూతీ.. చలికాలంలో చల్లని నీరు తాగడం ఇష్టం లేనివారికి నిమ్మరసం కలిపిన గోరువెచ్చని నీరు మంచి ఎంపిక. వ్యాయామ సమయంలో శరీర పనితీరు సక్రమంగా ఉండేందుకు తగినంత నీరు అవసరం. నిమ్మరసం నీటికి రుచిని అందిస్తుంది. వ్యాయామానికి 15 నుంచి 30 నిమిషాల ముందు తీసుకోవచ్చు. అలాగే శారీరక శ్రమ సమయంలో శరీరానికి అవసరమైన శక్తిని అందించే ముఖ్యమైన పోషకం పిండి పదార్థాలు. అరటిపండులో ఇవి సమృద్ధిగా ఉంటాయి. కొన్ని గంటలుగా ఆహారం తీసుకోకపోయినా, ఎక్కువ శ్రమతో కూడిన వ్యాయామం చేయబోతున్నా అరటిపండు స్మూతీ ఉపయోగపడుతుంది. ఒక పండిన అరటిపండును 200 నుంచి 250 మిల్లీలీటర్ల పాలతో కలిపి మిక్సీలో వేసి తయారు చేసుకోవచ్చు. అవసరమైతే కొద్దిగా నీరు కలుపుకోవచ్చు. అదనంగా చక్కెర లేదా పాకం వేయాల్సిన అవసరం లేదు. పూర్తిస్థాయి స్మూతీ తాగిన తర్వాత వ్యాయామానికి 60 నుంచి 90 నిమిషాల సమయం ఇవ్వడం మంచిది.కొబ్బరి నీళ్లు, బీట్‌రూట్ రసం..కొబ్బరినీళ్లలో నీటితో పాటు పొటాషియం వంటి ఎలక్ట్రోలైట్లు ఉంటాయి. వ్యాయామానికి ముందు తేలికపాటి రుచితో కూడిన పానీయం కావాలనుకునేవారికి ఇది ఒక ఎంపిక. కొంతమేర పిండి పదార్థాల ను కూడా అందిస్తుంది. చక్కెర కలపని కొబ్బరినీళ్లను చిన్న గ్లాసు తీసుకోవచ్చు. వ్యాయామానికి 30 నుంచి 60 నిమిషాల ముందు తాగవచ్చు. ఉదయం వ్యాయామం చేసేవారు కడుపు నిండుగా ఉండే పానీయం కోరుకుంటే ఓట్స్ స్మూతీని ఎంచుకోవచ్చు. 20 నుంచి 30 గ్రాముల ఓట్స్‌ను 200 నుంచి 250 మిల్లీలీటర్ల పాలతో కలిపి మిక్సీలో వేసుకోవాలి. అదనపు రుచి, పిండి పదార్థాల కోసం సగం అరటిపండు కూడా కలుప కోవచ్చు. వ్యాయామానికి 60 నుంచి 120 నిమిషాల ముందు దీన్ని తీసుకోవచ్చు. బీట్‌రూట్‌లో సహజంగా ఉండే నైట్రేట్ల కారణంగా క్రీడాకారుల ఆహారంలో దీనికి ప్రత్యేక స్థానం ఉంది. శరీరంలో ఈ నైట్రేట్లు నైట్రిక్ ఆక్సైడ్‌గా మారతాయి. ఇది సహజ పానీయం తాగినా వెంటనే శక్తి వస్తుందని చెప్పలేం. తగినంత నిద్ర, సమతుల ఆహారం, క్రమం తప్పని వ్యాయామం కూడా అంతే ముఖ్యం. చలికాలంలో వ్యాయామానికి ముందు తీసుకోదగిన ఏడు సహజ పానీయాల గురించి పోషకాహార నిపుణులు వివరించారు. గోరువెచ్చని నీటిలో నిమ్మరసం, అరటి పండు స్మూతీ.. చలికాలంలో చల్లని నీరు తాగడం ఇష్టం లేనివారికి నిమ్మరసం కలిపిన గోరువెచ్చని నీరు మంచి ఎంపిక. వ్యాయామ సమయంలో శరీర పనితీరు సక్రమంగా ఉండేందుకు తగినంత నీరు అవసరం. నిమ్మరసం నీటికి రుచిని అందిస్తుంది. వ్యాయామానికి 15 నుంచి 30 నిమిషాల ముందు తీసుకోవచ్చు. అలాగే శారీరక శ్రమ సమయంలో శరీరానికి అవసరమైన శక్తిని అందించే ముఖ్యమైన పోషకం పిండి పదార్థాలు. అరటిపండులో ఇవి సమృద్ధిగా ఉంటాయి. కొన్ని గంటలుగా ఆహారం తీసుకోకపోయినా, ఎక్కువ శ్రమతో కూడిన వ్యాయామం చేయబోతున్నా అరటిపండు స్మూతీ ఉపయోగపడుతుంది. ఒక పండిన అరటిపండును 200 నుంచి 250 మిల్లీలీటర్ల పాలతో కలిపి మిక్సీలో వేసి తయారు చేసుకోవచ్చు. అవసరమైతే కొద్దిగా నీరు కలుపుకోవచ్చు. అదనంగా చక్కెర లేదా పాకం వేయాల్సిన అవసరం లేదు. పూర్తిస్థాయి స్మూతీ తాగిన తర్వాత వ్యాయామానికి 60 నుంచి 90 నిమిషాల సమయం ఇవ్వడం మంచిది.కొబ్బరి నీళ్లు, బీట్‌రూట్ రసం..కొబ్బరినీళ్లలో నీటితో పాటు పొటాషియం వంటి ఎలక్ట్రోలైట్లు ఉంటాయి. వ్యాయామానికి ముందు తేలికపాటి రుచితో కూడిన పానీయం కావాలనుకునేవారికి ఇది ఒక ఎంపిక. కొంతమేర పిండి పదార్థాల ను కూడా అందిస్తుంది. చక్కెర కలపని కొబ్బరినీళ్లను చిన్న గ్లాసు తీసుకోవచ్చు. వ్యాయామానికి 30 నుంచి 60 నిమిషాల ముందు తాగవచ్చు. ఉదయం వ్యాయామం చేసేవారు కడుపు నిండుగా ఉండే పానీయం కోరుకుంటే ఓట్స్ స్మూతీని ఎంచుకోవచ్చు. 20 నుంచి 30 గ్రాముల ఓట్స్‌ను 200 నుంచి 250 మిల్లీలీటర్ల పాలతో రుచి కోసం కొద్దిగా నిమ్మరసం కలపవచ్చు. దీన్నివ్యాయామానికి 2 గంటల ముందు తీసుకోవాలి.నారింజ రసం..నారింజ రసంలో పిండి పదార్థాలు, నీరు ఉంటాయి. వ్యాయా మానికి ముందు తాగేందుకు వీలుగా అర గ్లాసు నారింజ రసానికి సమాన పరిమాణంలో నీరు కలుపుకోవచ్చు. ఎక్కువసేపు ఆహారం తీసుకోకుండా ఉన్నప్పుడు లేదా ఎక్కువ సమయం వ్యాయామం చేయబోతున్నప్పుడు ఇది కొంత శక్తిని అందిస్తుంది. వ్యాయామానికి 30 నుంచి 60 నిమిషాల ముందు తాగవచ్చు. అలాగే చలికాలంలో వ్యాయామానికి వెళ్లే ముందు గోరువెచ్చని పాలు తాగడం కొందరికి సౌకర్యంగా ఉంటుంది. పాలతోపాటు చిన్న అరటిపండు తీసుకుంటే ప్రోటీన్, ద్రవరక్తనాళాల పనితీరులో కీలక పాత్ర పోషిస్తుంది. ఒక చిన్న బీట్‌రూట్‌ను శుభ్రంగా కడిగి నీటితో కలిపి రసం తయారుచేసుకోవచ్చు. రుచి కోసం కొద్దిగా నిమ్మరసం కలపవచ్చు. దీన్నివ్యాయామానికి 2 గంటల ముందు తీసుకోవాలి.నారింజ రసం..నారింజ రసంలో పిండి పదార్థాలు, నీరు ఉంటాయి. వ్యాయా మానికి ముందు తాగేందుకు వీలుగా అర గ్లాసు నారింజ రసానికి సమాన పరిమాణంలో నీరు కలుపుకోవచ్చు. ఎక్కువసేపు ఆహారం తీసుకోకుండా ఉన్నప్పుడు లేదా ఎక్కువ సమయం వ్యాయామం చేయబోతున్నప్పుడు ఇది కొంత శక్తిని అందిస్తుంది. వ్యాయామానికి 30 నుంచి 60 నిమిషాల ముందు తాగవచ్చు. అలాగే చలికాలంలో వ్యాయామానికి వెళ్లే ముందు గోరువెచ్చని పాలు తాగడం కొందరికి సౌకర్యంగా ఉంటుంది. పాలతోపాటు చిన్న అరటిపండు తీసుకుంటే ప్రోటీన్, ద్రవాలు, పిండి పదార్థాలు అందుతాయి. ఉదయం నిద్రలేచిన వెంటనే వ్యాయామం చేసేవారికి ఇది తేలికపాటి ఆహారంగా ఉపయోగపడుతుంది.
ఏది తీసుకోవాలి..ఏ పానీయం తీసుకోవాలనేది చేయబోయే వ్యాయామంపై ఆధారపడి ఉంటుంది. తక్కువ సమయం పాటు సాధారణ వ్యాయామం చేసేవారికి, అంతకుముందు సరైన ఆహారం తీసుకుని ఉంటే నీరు సరిపోతుంది. కొన్ని గంటలుగా ఆహారం తీసుకోకుండా కండరాల బలానికి సంబంధించిన వ్యాయామాలు చేసేవారు అరటిపండు లేదా కొద్దిపాటి అరటిపండు స్మూతీ తీసుకోవచ్చు. ఎక్కువసేపు వ్యాయామం చేసేవారికి అవసరాన్ని బట్టి పిండి పదార్థాలు కలిగిన పానీయం ఉపయోగ పడుతుంది. వేడిగా ఉండే పానీయాలను ఇష్టపడేవారు నిమ్మరసం కలిపిన గోరువెచ్చని నీరు లేదా కొద్దిపాటి పాలు తీసుకోవచ్చు. ఎక్కువగా చెమట పట్టే తీవ్రమైన వ్యాయామాల సమయంలో శరీరానికి అవసరమైన ద్రవాలు, ఎలక్ట్రోలైట్లపై దృష్టి పెట్టాలి. ప్రతి సహజ పానీయంలోనూ తగినంత సోడియం ఉంటుందని భావించకూడదు. అయితే ఏ పానీయం తీసుకోవాలనేది ఎవరికి వారు నిర్ణయించుకోవాలి. వ్యక్తిగత అభిరుచులు, శరీర స్థితి, వాతావరణ పరిస్థితులు, చేసే వ్యాయామం, ఉన్న ఆరోగ్య సమస్యలు వంటి అన్ని అంశాలను బేరీజు వేసుకుని అప్పుడు నిర్ణయం తీసుకోవాలి. అవసరం అయితే నిపుణుల సలహా పాటించాలి

బ్రౌన్ రైస్, బ్రౌన్ బ్రెడ్‌తో మాత్రమే కాదు.. బ్రౌన్ షుగర్‌తోనూ ఎన్నో లాభాలు తెలుసా..



బ్రౌన్ రైస్, బ్రౌన్ బ్రెడ్‌తో మాత్రమే కాదు.. బ్రౌన్ షుగర్‌తోనూ ఎన్నో లాభాలు తెలుసా..? ఇప్పుడు బీపీ, షుగర్ లాంటి దీర్ఘకాలిక అనారోగ్యాలు సర్వసాధా రణమయ్యాయి. అయితే అలాంటి దీర్ఘకాలిక రోగాల బారినపడకుండా ఉండాలన్నా.. ఇప్పటికే అలాంటి అరోగ్య సమస్యలు ఉన్నవాళ్లు వ్యాధిని అదుపులో పెట్టుకోవాలన్నా బ్రౌన్ రైస్, బ్రౌన్ బ్రెడ్ లాంటివి ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఇప్పుడు బీపీ, షుగర్ లాంటి దీర్ఘకాలిక అనారోగ్యాలు సర్వసాధా రణమయ్యాయి. అయితే అలాంటి దీర్ఘకాలిక రోగాల బారినపడకుండా ఉండాలన్నా.. ఇప్ప టికే అలాంటి అరోగ్య సమస్యలు ఉన్నవాళ్లు వ్యాధిని అదుపులో పెట్టుకోవాలన్నా బ్రౌన్ రైస్ బ్రౌన్ బ్రెడ్ లాంటివి ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. వైద్యులు చెప్పినట్లే బాధితులు కూడా అవసరమైన జాగ్రత్తలు పాటిస్తున్నారు. తాజాగా వైద్యులు బ్రౌన్ షుగర్ (దీతీశీఅ గాబస్త్రుతీ) కూడాదీర్ఘకాలిక అనారోగ్యాలు సర్వసాధా రణమయ్యాయి. అయితే అలాంటి దీర్ఘకాలిక రోగాల బారినపడకుండా ఉండాలన్నా.. ఇప్పటికే అలాంటి అరోగ్య సమస్యలు ఉన్నవాళ్లు వ్యాధిని అదుపులో పెట్టుకోవాలన్నా బ్రౌన్ రైస్, బ్రౌన్ బ్రెడ్ లాంటివి ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఇప్పుడు బీపీ, షుగర్ లాంటి దీర్ఘకాలిక అనారోగ్యాలు సర్వసాధా రణమయ్యాయి. అయితే అలాంటి దీర్ఘకాలిక రోగాల బారినపడకుండా ఉండాలన్నా.. ఇప్పటికే అలాంటి అరోగ్య సమస్యలు ఉన్నవాళ్లు వ్యాధిని అదుపులో పెట్టుకోవాలన్నా బ్రౌన్ రైస్, బ్రౌన్ బ్రెడ్ లాంటివి ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. వైద్యులు చెప్పినట్లే బాధితులు కూడా అవసరమైన జాగ్రత్తలు పాటిస్తున్నారు. తాజాగా వైద్యులు బ్రౌన్ షుగర్ (దీతీశీఅ గాబస్త్రుతీ) కూడా ఆరోగ్యానికి మంచిదని రిఫర్ చేస్తున్నారు. బ్రౌన్ షుగర్‌తో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు. మరి అవేంటో చూద్దాం..

పయోజనాలు..

1. బ్రౌన్ షుగర్‌ను చెరుకు నుంచి కాకుండా నేరుగా బెల్లం నుంచి సేకరిస్తారు. అందుకే ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. వైట్ షుగర్ కంటే బ్రౌన్ షుగర్?లో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. పొటాషియం, జింక్, రాగి, భాస్వరం, విటమిన్ బి-6 వంటి పోషకాలు ఉంటాయి. ఈ పోషకాలు ఆరోగ్యానికి చాలా మంచివి. కానీ, వైట్ షుగర్ తీసుకోవడంవల్ల కేలరీలు పెరుగుతాయి. దానివల్ల బరువు కూడా పెరిగే ప్రమాదం ఉంది.
2. బ్రౌన్ షుగర్‌తో ఆరోగ్యానికి చాలా మంచివి. కానీ, వైట్ షుగర్ తీసుకోవడంవల్ల జీర్ణ సంబంధ సమస్యలు తొలగిపోతాయి. దాంతో మలబద్ధకం సమస్య కూడా తీరిపోతుంది.
3. అదేవిధంగా శరీరంలో తిమ్మిర్లను తగ్గించడానికి కూడా బ్రౌన్ షుగర్ సహాయపడుతుంది. ఇందులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది కాబట్టి కాళ్లు, చేతుల్లో తిమ్మిరితోపాటు నొప్పిని కూడా తగ్గిస్తుంది.
4. బ్రౌన్ షుగర్‌లో కేలరీలు కూడా తక్కువగా ఉంటాయి. కాబట్టి బరువు తగ్గడానికి ఇది తోడ్పడుతుంది. అలాగే జీవక్రియలను మెరుగుపరుస్తుంది. బ్రౌన్ షుగర్‌లో విటమిన్ బి6, నియాసిన్, పాంతోటెనిక్ ఆమ్లం, ఇతర ఖనిజాలు కూడా విరివిగా ఉంటాయి. ఇవి చర్మం కోసం యాంటీ ఏజింగ్ కాంపౌనెంట్?గా పనిచేస్తాయి. చర్మంపై మృత కణాలను తొలగించే స్క్రబ్?గా పనిచేస్తాయి.
5. బ్రౌన్ షుగర్ యాంటీ అలర్జీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. అందుకే ఇది ఉబ్బసం రోగులకు చేసే చికిత్సలో సహాయపడుతుంది. అదేవిధంగా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లతో పోరా డటానికి సహాయపడే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలను కూడా బ్రౌన్ షుగర్ కలిగి ఉంటుంది.

ప్రజా అక్షర న్యూస్ TEL TEL - 20684 ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

సిక్సర్ కొట్టిన టీమ్ సైఫర్ట్‌కు షాక్.. గుర్నూర్ మాస్టర్ ప్లాన్ వెనుక అర్ష్‌దీప్, కాంబోజ్



న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో టీమిండియా యంగ్ ఫేసర్ గుర్నూర్ బ్రార్ అదరగొట్టాడు. మొదటి ఓవర్లోనే టిమ్ సైఫర్ట్ అతడి బౌలింగ్‌లో సిక్సర్ బాదాడు. అయినా గుర్నూర్ నిరాశ చెందలేదు. వెంటనే తన బౌలింగ్‌లో మార్పులు చేసుకున్నాడు. ఈ క్రమంలో అర్ష్‌దీప్ సింగ్, అన్షుల్ కాంబోజ్ ఇచ్చిన సలహాలు కూడా అతడికి బాగా ఉపయోగపడ్డాయి. ఆ తర్వాత సైఫర్ట్‌తో పాటు మరో ఇద్దరు న్యూజిలాండ్ బ్యాటర్లను పెవిలియన్‌కు పంపి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.ఆక్లాండ్‌లో జరిగిన తొలి వన్డేలో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 13వ ఓవర్లో గుర్నూర్‌కు బంతి అందించాడు. అయితే తన మొదటి ఓవర్లోనే గుర్నూర్ 13 పరుగులు సమర్పించుకున్నాడు. ఇందులో సైఫర్ట్ కొట్టిన సిక్సర్ కూడా ఉంది. ఆ బంతి కొంచెం ముందుగా పడటంతో బ్యాటర్‌కు భారీ షాట్ ఆడే అవకాశం దక్కిందని గుర్నూర్ గుర్తించాడు. దీంతో తర్వాతి ఓవర్లో బంతిని కొంచెం వెనక్కి వేసి బ్యాటర్లను ఇబ్బంది పెట్టాలని నిర్ణయించుకున్నాడు.

ఈ మార్పు గురించి అప్పటికే ఆ మైదానంలో బౌలింగ్ చేసిన అర్ష్‌దీప్ సింగ్, అన్షుల్ కాంబోజ్‌తో గుర్నూర్ చర్చించాడు. తన 6.5 అడుగుల హైట్ ఉపయోగించుకోవాలంటే హార్డ్ లెంగ్త్‌లో బంతులు వేయాలని వారు సూచించారు. అంటే బ్యాటర్‌కు పూర్తిగా ముందుకు వచ్చి ఆడే అవకాశం ఇవ్వకుండా, పిచ్‌పై కొంచెం వెనక్కి పడేలా వేగంగా బంతులు వేయడం అన్నమాట. దీనివల్ల బంతి ఎక్కువగా బౌన్స్ అవుతుంది. గుర్నూర్ ఎత్తు కూడా అతడికి అదనపు ప్రయోజనం కలిగిస్తుంది. ఈ సలహాను అమలు చేసి అతడు సైఫర్ట్‌ను ఇబ్బంది పెట్టాడు.15వ ఓవర్‌లో గుర్నూర్ వేసిన ఫస్ట్ బంతిని సైఫర్ట్ సరిగ్గా ఆడలేకపోయాడు. బంతి బ్యాట్ పైభాగానికి తగిలి మిడ్ ఆన్ దిశగా వెళ్లింది. అక్కడ ఫీల్డింగ్ చేస్తున్న ప్రత్యామ్నాయ ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్ క్యాచ్ అందుకోవడంతో సైఫర్ట్ ఇన్నింగ్స్ ముగిసింది. ఆ తర్వాత టామ్ లాథమ్, బ్లెయిర్ టిక్నర్ వికెట్లను కూడా గుర్నూర్ తన ఖాతాలో వేసుకున్నాడు. మొత్తంగా 9.2 ఓవర్లలో 44 పరుగులిచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. ఒక సిక్సర్‌తో మొదలైన అతడి బౌలింగ్.. మూడు వికెట్లతో ముగియడం విశేషం.ఈ మ్యాచ్‌లో భారత బౌలర్లు సమష్టిగా రాణించారు. అర్ష్‌దీప్ వేసుకున్నాడు. మొత్తంగా 9.2 ఓవర్లలో 44 పరుగులిచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. ఒక సిక్సర్‌తో మొదలైన అతడి బౌలింగ్.. మూడు వికెట్లతో ముగియడం విశేషం.ఈ మ్యాచ్‌లో భారత బౌలర్లు సమష్టిగా రాణించారు. అర్ష్‌దీప్ సింగ్ నాలుగు వికెట్లు పడగొట్టగా, గుర్నూర్ మూడు వికెట్లు తీశాడు. అన్షుల్ కాంబోజ్ 10 సాధించాడు. దీంతో న్యూజిలాండ్ 40.2 ఓవర్లలో 185 పరుగులకే ఆలౌటైంది. వర్షం కారణంగా భారత్ లక్ష్యాన్ని 32 ఓవర్లలో 143 పరుగులుగా నిర్ణయించారు. విరాట్ కోహ్లీ 74 పరుగులతో రాణించడంతో భారత్ ఐదు వికెట్ల తేడాతో గెలిచింది. ఐదు వన్డేల సిరీస్‌లో 1–0తో ఆధిక్యం సాధించింది. ఈ మ్యాచ్‌లో కు

కేవలం 1 రూపాయికే 24 రోజుల వ్యాలిడిటీ.. బీఎస్ఎన్ఎల్ మతిపోగొట్టే ప్లాన్..!



: ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ కేవలం 1 రూపాయికే 24 రోజుల ప్లాన్‌ను అందిస్తోంది. అయితే, మీరు ఈ ప్లాన్‌ను (బీఎస్ఎన్ఎల్ ఆఫర్) తీసుకోవాలనుకుంటే ఇక ఏమాత్రం ఆలస్యం చేయకూడదు. ఎందుకంటే ఈ ఆఫర్ దీపావళి తర్వాత నవంబర్ 9న ముగుస్తుంది. అందుకే మీరు ఆలస్యం చేస్తే, ఈ అవకాశాన్ని కోల్పోతారు. ఈ ప్లాన్‌లో మీకు లభించే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకోండి. ఈ పథకం ఎవరి కోసం? ఈ స్కీమ్ బీఎస్ఎన్ఎల్ ఫ్రీడమ్ ఆఫర్‌గా తీసుకువచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ ఆఫర్‌ను తీసుకువచ్చింది. ఇది కేవలం 1 రూపాయికే అందిస్తున్నప్పటికీ, ఇతర నెట్‌వర్క్‌ల నుండి బీఎస్ఎన్ఎల్‌కు వచ్చే వినియోగదారులు మాత్రమే దీని ప్రయోజనాన్ని పొందగలరు. అంటే, ఎవరైనా ఇప్పటికే బీఎస్ఎన్ఎల్ వాడుతున్నట్లయితే వారు ఈ ప్రయోజనాన్ని పొందలేరు. కొత్త వినియోగదారులకు మాత్రమే.ఈ పథకం ఎవరి కోసం? ఈ స్కీమ్ బీఎస్ఎన్ఎల్ ఫ్రీడమ్ ఆఫర్‌గా తీసుకువచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ ఆఫర్‌ను తీసుకువచ్చింది. ఇది కేవలం 1 రూపాయికే అందిస్తున్నప్పటికీ, ఇతర నెట్‌వర్క్‌ల నుండి బీఎస్ఎన్ఎల్‌కు వచ్చే వినియోగదారులు మాత్రమే దీని ప్రయోజనాన్ని పొందగలరు. అంటే, ఎవరైనా ఇప్పటికే బీఎస్ఎన్ఎల్ వాడుతున్నట్లయితే వారు ఈ ప్రయోజనాన్ని పొందలేరు. కొత్త వినియోగదారులకు మాత్రమే. మీకు ఏ ప్రయోజనాలు లభిస్తాయి? ఒక రూపాయి ప్లాన్‌లో మీకు 24 రోజుల సర్వీస్ పీరియడ్ లభిస్తుంది. మీరు దేశవ్యాప్తంగా మీకు కావలసినన్ని కాల్స్ కూడా చేసుకోవచ్చు. ఈ ప్లాన్‌లో మీకు ఫ్రీ రోమింగ్ లభిస్తుంది. అంతేకాదు మీకు రోజుకు 100 గామీల ప్రయోజనం కూడా ఉంటుంది. అన్నింటికన్నా ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఒక రూపాయికి కస్టమర్‌కు రోజుకు 1 +దీ డేటా లభిస్తుంది. మీరు మరిన్ని ప్రయోజనాలు పొందాలనుకుంటే దీనికి ఇతర ప్లాన్‌లను కూడా జోడించుకోవచ్చు. దీమీ వద్ద ఒక గొప్ప ప్లాన్: ఈసారి ప్రభుత్వ రంగ సంస్థ అయిన దీమీ తన పోటీ టెలికాం

: ఆస్ట్రేలియా ఆధిపత్యానికి చెక్.. ర్యాంకింగ్స్‌లో దుమ్ములేపిన సౌతాఫ్రికా



టెస్ట్ క్రికెట్‌లో ఆస్ట్రేలియా ఆధిపత్యానికి సౌతాఫ్రికా బ్రేక్ వేసింది. కేప్‌టౌన్‌లోని న్యూలాండ్స్ మైదానంలో జరిగిన మూడో టెస్టులో కంగారూలను 176 పరుగుల తేడాతో చిత్తు చేసింది. ఒక దశలో మ్యాచ్‌పై పూర్తి పట్టుతో కనిపించిన ఆస్ట్రేలియాకు సౌతాఫ్రికా బౌలర్లు ఊహించని షాక్ ఇచ్చారు. 288 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన ఆసీస్ కేవలం 111 పరుగులకే ఆలౌటైంది. ఈ విజయంతో మూడు టెస్టుల సిరీస్‌ను సౌతాఫ్రికా 2–1తో కైవసం చేసుకుంది. అంతేకాదు, ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కూడా దక్కించుకుంది.2018 నాటి వివాదాస్పద మైదానంలో చారిత్రక విజయంఈ మ్యాచ్‌కు న్యూలాండ్స్ మైదానం మరో ప్రత్యేకతను తీసుకొచ్చింది. 2018లో ఇదే వేదికపై ఆస్ట్రేలియా జట్టుకు సంబంధించిన బాల్ ట్యాంపరింగ్ వివాదం ప్రపంచ క్రికెట్‌ను కుదిపేసింది. ఆ ఘటన తర్వాత దాదాపు ఎనిమిదేళ్లకు ఇరు జట్లు మళ్లీ ఇక్కడ టెస్ట్ మ్యాచ్ ఆడాయి. ఈసారి మాత్రం ఆస్ట్రేలియాకు చేదు అనుభవం ఎదురైంది. నిర్ణయాత్మక మూడో టెస్టులో సౌతాఫ్రికా చివరి రోజు అద్భుతంగా పోరాడి మ్యాచ్‌ను తనవైపు తిప్పుకుంది. దీంతో సిరీస్‌తో పాటు టెస్ట్ క్రికెట్‌లో నంబర్ 1 స్థానాన్ని కూడా అందుకుంది.111 పరుగులకే కంగారూల ప్యాకప్288 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. మాట్ రెన్‌షా పరుగుల ఖాతా తెరవకుండానే రబాడ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. మార్నస్ లబుషేన్ 4, ట్రావిస్ హెడ్ 14, జోష్ ఇంగ్లిస్ 4, అలెక్స్ క్యారీ 2 పరుగులకే అవుటయ్యారు. కూపర్ కొన్నోలీ, మిచెల్ స్టార్క్ డకౌట్ అయ్యారు. దీంతో ఆసీస్ ఓటమి దిశగా సాగింది. కామెరాన్ గ్రీన్ 27 పరుగులు, కెప్టెన్ పాట్ కమిన్స్ 11 పరుగులు చేశారు. నాథన్ లయన్ 33 పరుగులతో నాటౌట్‌గా నిలిచినా జట్టును గెలిపించలేకపోయాడు.

హార్మర్ స్పిన్‌కు ఆసీస్ బ్యాటర్లు బోల్తా

సౌతాఫ్రికా విజయంలో సైమన్ హార్మర్ కీలక పాత్ర పోషించాడు. తన స్పిన్‌తో ఆస్ట్రేలియా బ్యాటర్లను ఇబ్బంది పెట్టి 21.1 ఓవర్లలో కేవలం 16 పరుగులే ఇచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. కగిసో రబాడ మూడు వికెట్లు తీసి ఆసీస్ పతనాన్ని వేగవంతం చేశాడు. చివరికి

క్రెడిట్ కార్డుతో దీపావళి షాపింగ్ చేస్తున్నారా



దేశంలోని ప్రజలందరూ జరుపుకునే అతి పెద్ద పండుగ దీపావళి. ఈ పండక్కి చాలామంది షాపింగ్ చేస్తూ ఉంటారు. ఇంట్లోకి అవసరమయ్యే వస్తువులతో పాటు మొబైల్స్, దుస్తులు లాంటి వాటిని కొనుగోలు చేస్తుంటారు. అయితే పండుగ సందర్భంగా వివిధ సంస్థలు ఈఎంఐ ఆఫర్లను అందిస్తుంటాయి. వీటి మాయలో పడి చాలామంది ఎక్కువ ఖర్చు చేయడం, అవసరం లేని వస్తువులను కూడా కొనుగోలు చేయడం వల్ల నష్టపోయే అవకాశం ఉంది. ఈఎంఐలు కట్టలేక తర్వాత ఇబ్బందులు పడే ఛాన్స్ ఉంటుంది.క్రెడిట్ కార్డుల ఈఎంఐలు, బై నవ్.. పే లేటర్ లాంటి ఆఫర్లు, పర్సనల్ లోన్లు, క్రెడిట్ లైన్లు వంటి మార్గాల ద్వారా మీరు పండక్కి షాపింగ్ చేస్తుంటే జాగ్రత్తగా ఉండాల్సిందే. మీరు ఈఎంఐగా మార్చుకోవడం వల్ల మీ నెలవారీ బడ్జెట్‌పై ప్రభావితం చూపుతుంది. దీని వల్ల అప్పులు పెరిగిపోవడం వల్ల కుటుంబ బడ్జెట్‌పై కూడా ఒత్తిడి పెరుగుతుంది. మీరు ఖర్చు పెట్టేముందు ఆర్థిక బాధ్యతలను గుర్తు చేసుకోవడం మంచిది.

క్రెడిట్ కార్డుల ఈఎంఐలు, బై నవ్.. పే లేటర్ లాంటి ఆఫర్లు, పర్సనల్ లోన్లు, క్రెడిట్ లైన్లు వంటి మార్గాల ద్వారా మీరు పండక్కి షాపింగ్ చేస్తుంటే జాగ్రత్తగా ఉండాల్సిందే. మీరు ఈఎంఐగా మార్చుకోవడం వల్ల మీ నెలవారీ బడ్జెట్‌పై ప్రభావితం చూపుతుంది. దీని వల్ల అప్పులు పెరిగిపోవడం వల్ల కుటుంబ బడ్జెట్‌పై కూడా ఒత్తిడి పెరుగుతుంది. మీరు ఖర్చు పెట్టేముందు ఆర్థిక బాధ్యతలను గుర్తు చేసుకోవడం మంచిది.తక్కువ వడ్డీ రేటు ఉంది కదా పర్సనల్ లోన్, క్రెడిట్ కార్డుల ద్వారా కొనుగోలు చేయకండి. ప్రాసెసింగ్ ఫీజులు, జప్తు ఛార్జీలు, జీఎస్టీ, తిరిగి చెల్లించే కాలపరిమితులు వంటి వాటిని చెక్ చేయండి. ఈ ఛార్జీలు మీ రుణాలను మరింత పెంచుతాయి. అలాగే ఇప్పటికే ఉన్న ఈఎంఐలు, నెలవారీ ఖర్చులను లెక్క వేసుకోండి. ఫోన్, ఇతర అవసరాల కోసం మీరు చేసే ఖర్చులన్నీ కలిపితే పెద్దగా అనిపించవచ్చు.యుటిలిటీ బిల్లులు, బీమా ప్రీమియంలు, ప్రస్తుత అప్పులు వంటి వాటిని పరిగణలోకి తీసుకోండి. షాపింగ్ చేసేటప్పుడు మీకు తక్షణం రుణం అందుతుందంటే.. క్రెడిట్ లభ్యత ఉందని పొరపాటు పడవద్దు. మీరు సౌకర్యవంతంగా తిరిగి చెల్లించగలిగే సామర్థ్యాన్ని అంచనా వేసుకోండి. ఏఐ ఆధారిత పేరోల్, ఫ్లాట్ ఫామ్స్ వంటి వాటిల్లో మీరు చెల్లించకలిగే సామర్థ్యాన్ని అంచనా వేసుకోండి.పండుగ షాపింగ్ ఒక్కరోజులో పూర్తవుతుంది. కానీ ఈఎంఐ చెల్లింపులు కొన్ని నెలలపాటు కొనసాగుతాయి. తాత్కాలిక ఉత్సాహం కోసం దీర్ఘకాలిక ఆర్థిక ప్రాధాన్యతలకు భగం కలగకుండా చూసుకోండి. మీ పెట్టుబడులు, అత్యవరస నిధి హరించకుండా జాగ్రత్త పడండి. ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవడం వల్ల నష్టపోకుండా ఉంటారు.

కోహ్లీ, రోహిత్ కానే కాదు.. రికార్డులే అతడి బ్రాండ్.. రహానే ఆసక్తికర కామెంట్స్..!



భారత క్రికెట్‌లో కొత్త తరం నాయకుడిగా ఎదుగుతున్న శుభ్‌మన్ గిల్ తన ఆటతో పాటు కెప్టెన్సీలోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నాడు. జట్టుకు నాయకత్వ బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా అతడి బ్యాటింగ్ జోరు తగ్గలేదు. తాజాగా మాజీ భారత కెప్టెన్ అజింక్య రహానే గిల్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ గురించి కాకుండా గిల్ ప్రదర్శనను ప్రత్యేకంగా ప్రస్తావించడం ఆసక్తికరంగా మారింది.తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన రహానే.. గిల్ బ్యాటింగ్ అద్భుతంగా ఉందని పేర్కొన్నాడు. అతడి రికార్డులు ఎన్నో విషయాలను చెబుతున్నాయని ప్రశంసించాడు. ముఖ్యంగా గిల్‌లో తనకు బాగా నచ్చేది ఆత్మవిశ్వాసమని వెల్లడిం చాడు. మైదానంలోకి అడుగుపెట్టే విధానం, ఆటపై చూపించే ఉద్దేశం, ప్రతి పరిస్థితిలోనూ ధైర్యంగా ఆడే తీరు ప్రత్యేకమని చెప్పాడు.

ఫామ్ ఎప్పుడూ ఒకేలా ఉండదని, ఒక మ్యాచ్‌లో పరుగులు చేసిన ఆటగాడు మరో మ్యాచ్‌లో విఫలమయ్యే అవకాశం ఉంటుందని రహానే అభిప్రాయపడ్డాడు. అయితే గిల్‌లో ఉన్న ఆత్మవిశ్వాసం అతడిని ప్రత్యేకంగా నిలబెడుతోందని తెలిపాడు.223 పరుగులతో ప్రపంచ రికార్డు!గిల్ ఇటీవల సాధించిన కొన్ని అద్భుతమైన ఇన్నింగ్స్‌లు అతడి ప్రతిభకు నిదర్శనం. వెస్టిండీస్‌తో గువాహటిలో జరిగిన రెండో వన్డేలో భారీ లక్ష్య ఛేదన సందర్భంగా అజేయంగా 133 బంతుల్లో 223 పరుగులు చేశాడు. కేవలం 117 బంతుల్లోనే డబుల్ సెంచరీ పూర్తి చేసి పురుషుల వన్డేల్లో అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీ రికార్డు సృష్టించాడు. వన్డేల్లో కెప్టెన్‌గా అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగానూ నిలిచాడు.

ఇంగ్లండ్‌పై టెస్టుల్లోనూ విధ్వంసం!

టెస్ట్ క్రికెట్‌లోనూ గిల్ తన సత్తా చాటాడు. ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో 269 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లోనూ 161 పరుగులతో సెంచరీ సాధించాడు. ఒకే టెస్టులో కెప్టెన్‌గా రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ శతకాలు బాదడం అతడి ప్రత్యేక ప్రదర్శనగా నిలిచింది.

కెప్టెన్‌గా కూడా మెరుగవుతున్నాడు!

గిల్‌లో రహానే గుర్తించిన మరో ముఖ్యమైన లక్షణం నాయకత్వం. ఆటగాళ్లను సమర్థంగా నిర్వహించడం, బౌలర్లను సరైన సమయంలో మార్చడం, మ్యాచ్ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం అతడిలో కనిపిస్తున్నాయని ప్రశంసించాడు. ప్రతి సిరీస్‌తో కెప్టెన్‌గా గిల్ మరింత పరిణతి సాధిస్తున్నాడని పేర్కొన్నాడు.చివరిగా..బ్యాటింగ్‌లో పరుగుల వరద పారిస్తూ, కెప్టెన్సీలోనూ తనదైన ముద్ర వేస్తున్న గిల్‌పై రహానే ప్రశంసలు అతడి

మీ డబ్బు డబుల్ అవ్వాలా.. కేంద్రం తెచ్చిన ఈ సూపర్ స్కీమ్‌లో పెట్టుబడితో అదిరే లాభాలు..



నేటి రోజుల్లో కేవలం డబ్బు సంపాదించడమే కాదు.. కష్టపడి సంపాదించిన రూపాయిని సరైన మార్గంలో పొదుపు చేయడం కూడా ఎంతో ముఖ్యం. చాలామంది స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్లలో ఉండే రిస్క్ చూసి అటువైపు వెళ్లడానికి భయపడుతుంటారు. పైసా నష్టం లేకుండా, ప్రభుత్వ గ్యారెంటీతో కూడిన సురక్షితమైన రాబడిని కోరుకునే వారికి పోస్టాఫీస్ అందిస్తున్న కిసాన్ వికాస్ పత్ర ఒక అద్భుతమైన మార్గంగా నిలుస్తోంది. కేవలం రూ. 1,000 నుంచే ఈ పథకంలో ఇన్వెస్ట్ చేసే అవకాశం ఉండటంతో సామాన్యులకు ఇది చక్కటి ఆర్థిక రక్షణ కల్పిస్తోంది. కిసాన్ వికాస్ పత్ర అనేది కేంద్ర ప్రభుత్వ మద్దతుతో నడిచే పాపులర్ చిన్న పొదుపు పథకం. ప్రస్తుత త్రైమాసికానికి ఈ పథకంపై కేంద్ర ప్రభుత్వం వార్షికంగా 7.5 శాతం స్థిర వడ్డీని అందిస్తోంది. ఈ వడ్డీ రేటు ప్రకారం.. ఇందులో ఇన్వెస్ట్ చేసిన మొత్తం 115 నెలల్లో (అంటే సరిగ్గా 9 సంవత్సరాల 7 నెలల్లో) రెట్టింపు అవుతుంది. దీర్ఘకాలిక లక్ష్యాల కోసం, పిల్లల ఉన్నత చదువులు లేదా భవిష్యత్తు అవసరాల కోసం రిస్క్ లేకుండా పొదుపు చేయాలనుకునే వారికి ఇది బెస్ట్ ఆప్షన్.లెక్కలు ఇలా..రూ.50,000 – – 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 1,00,000రూ.1,00,000 -- 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 2,00,000రూ.5,00,000 – – 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 10,00,000రూ. 1,000 నుంచే ప్రారంభం.. గరిష్ట పరిమితి లేదు..ఈ పథకంలో కనీస పెట్టుబడి రూ. 1,000 కాగా, ఆపై రూ.100 గుణిజాల్లో ఎంతైనా జమ చేసుకోవచ్చు. అత్యంత ఆకర్షణీయమైన విషయం ఏమిటంటే.. ఇందులో పెట్టుబడి పెట్టడానికి ఎలాంటి గరిష్ట పరిమితి లేదు. మీ ఆర్థిక స్తోమతను బట్టి లక్షల్లోనైనా ఇన్వెస్ట్ చేయవచ్చు. ఈ ఖాతాను సింగిల్ ఖాతాగా లేదా గరిష్టంగా ముగ్గురు పెద్దలు కలిసి జాయింట్ ఖాతాగానూ ప్రారంభించవచ్చు. అలాగే 10 ఏళ్లు పైబడిన పిల్లల పేరు మీద గార్డియన్ల పర్యవేక్షణలో కూడా ఖాతా తెరిచే వెసులుబాటు ఉంది.

మధ్యలోనే డబ్బులు విత్‌డ్రా చేసుకోవచ్చా?

మెచ్యూరిటీ కంటే ముందే అత్యవసరంగా డబ్బు అవసరమైతే ఏంటనే సందేహం చాలామందికి ఉంటుంది. కేవీపీ ఖాతా ప్రారంభించిన తర్వాత రెండున్నర సంవత్సరాలు పూర్తయితే, నిర్దేశిత నిబంధనలకు లోబడి ఖాతాను క్లోజ్ చేసుకుని అసలు, వడ్డీని విత్‌డ్రా చేసుకునే సదుపాయం కల్పించారు. అంతేకాకుండా ఏదైనా అత్యవసర సమయాల్లో బ్యాంకుల నుంచి పర్సనల్ లేదా బిజినెస్ లోన్లు పొందేందుకు ఈ కేవీపీ సర్టిఫికేట్‌ను పూచీకత్తుగా కూడా ఉపయోగించుకోవచ్చు.పెట్టుబడి పెట్టే ముందు తెలుసుకోవాల్సిన నిబంధనలు

చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లను కేంద్ర

ప్రజా అక్షర న్యూస్
TEL TEL - 20684
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...



రామాయణపై రాజమౌళి రివ్యూ.. ఆ హీరో అద్భుతంగా నటించాడంటూ జక్కన్న ప్రశంసలు

భారతీయ ఇతిహాసం రామాయణాన్ని వెండితెరపై సరికొత్తగా ఆవిష్కరించిన చిత్రం 'రామాయణ: పార్ట్ 1'. భారీ బడ్జెట్‌తో, అంతర్జాతీయ స్థాయి సాంకేతిక ప్రమాణాలతో రూపొందిన ఈ సినిమా నవంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బాలీవుడ్ స్టార్ రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, కన్నడ స్టార్ యశ్ రావణుడిగా, టాలీవుడ్ నటి సాయిపల్లవి సీతాదేవిగా నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. ఈ నేపథ్యంలో సినిమాను వీక్షించిన దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి తన అభిప్రాయాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. సినిమాలో చూపించిన విజువల్ ఎఫెక్ట్స్, నిర్మాణ విలువలు అద్భుతంగా ఉన్నాయని రాజమౌళి అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా భారతీయ ఇతిహాసాన్ని ఇంత భారీ స్థాయిలో తెరపైకి తీసుకురావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ప్రతి సన్నివేశంలోనూ చిత్రబృందం పడిన కష్టం కనిపిస్తోందని ప్రశంసించారు.

ఈ సినిమాలో రణ్‌బీర్ కపూర్ నటన తనను ప్రత్యేకంగా ఆకట్టుకుందని రాజమౌళి తెలిపారు. ముఖ్యంగా వనవాస ఘట్టం ప్రారంభమైన తర్వాత రాముడి పాత్రలో రణ్‌బీర్ చూపించిన ప్రశాంతత, గంభీరత అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. పాత్రకు అవసరమైన హుందాతనాన్ని ఆయన చక్కగా ప్రదర్శించారని అభిప్రాయపడ్డారు. కేజీఎఫ్ సినిమాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న యశ్.. ఈ చిత్రంలో రావణుడి పాత్రలో కనిపించారు. ఆయన తెరపై కనిపించిన ప్రతిసారీ బలమైన ప్రభావం చూపించారని రాజమౌళి ప్రశంసించారు. రావణుడి పాత్రకు కావాల్సిన భయంకరమైన రూపాన్ని, గంభీరమైన వ్యక్తిత్వాన్ని యశ్ అద్భుతంగా ఆవిష్కరించారని పేర్కొన్నారు. సీతాదేవి పాత్రలో సాయిపల్లవి నటన కూడా రాజమౌళిని ఆకట్టుకుంది. సహజమైన అభినయంతో పాటు పాత్రకు అవసరమైన గౌరవం, హుందాతనాన్ని ఆమె తెరపై చూపించారని ప్రశంసించారు. రణ్‌బీర్, యశ్‌లతో పాటు సాయిపల్లవి కూడా తన పాత్రకు పూర్తి న్యాయం చేశారని అభిప్రాయపడ్డారు.సినిమాలోని ప్రీ క్లైమాక్స్, క్లైమాక్స్ ఘట్టాలడ్డారు.సినిమాలోని ప్రీ క్లైమాక్స్, క్లైమాక్స్ ఘట్టాలు అత్యద్భుతంగా ఉన్నాయని రాజమౌళి తన స్పందనలో పేర్కొన్నారు. ముఖ్యంగా చివరి భాగంలోని సన్నివేశాలు ప్రేక్షకులను కట్టిపడేసేలా ఉన్నాయని తెలిపారు. సినిమా మొత్తాన్ని ఎంతో ఆస్వాదించానని వెల్లడించారు. ఇంతటి భారీ ప్రాజెక్టును అద్భుతమైన దృశ్యరూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన నిర్మాత నమిత్ మల్హోత్రా, దర్శకుడు నితేశ్ తివారీతో పాటు చిత్రబృందం మొత్తానికి రాజమౌళి అభినందనలు తెలిపారు. ఆయన నుంచి వచ్చిన ప్రశంసలతో 'రామాయణ: పార్ట్ 1' సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది.ა అత్యద్భుతంగా ఉన్నాయని రాజమౌళి తన స్పందనలో పేర్కొన్నారు. ముఖ్యంగా చివరి భాగంలోని సన్నివేశాలు ప్రేక్షకులను కట్టిపడేసేలా ఉన్నాయని తెలిపారు. సినిమా మొత్తాన్ని ఎంతో ఆస్వాదించానని వెల్లడించారు. ఇంతటి భారీ ప్రాజెక్టును అద్భుతమైన దృశ్యరూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన నిర్మాత నమిత్ మల్హోత్రా, దర్శకుడు నితేశ్ తివారీతో పాటు చిత్రబృందం మొత్తానికి రాజమౌళి అభినందనలు తెలిపారు. ఆయన నుంచి వచ్చిన ప్రశంసలతో 'రామాయణ: పార్ట్ 1' సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది.



ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో కుర్రకారు హృదయాలను కొల్లగొడుతూ నేషనల్ క్రష్‌గా మారిన కథానాయిక రుక్మిణి వసంత్. కన్నడ ఇండస్ట్రీ ద్వారా సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టిన ఈ బెంగుళూరు భామ, తక్కువ సమయంలోనే తన అందం, అద్భుతమైన అభినయంతో విశేష గుర్తింపు తెచ్చుకుంది. రక్షిత్ శెట్టి సరసన నటించిన 'సప్త సాగరదాచే ఎల్లో' (తెలుగులో 'సప్త సాగరాలు దాటి') చిత్రంలో ప్రియ పాత్రతో ప్రేక్షకుల మనస్సులను గెలుచుకుని సౌత్ ఇండియా మొత్తం మార్మోగిపోయే క్రేజ్ సంపాదించుకుంది.ఇటీవల కాంతార ఫేమ్ రిషబ్ శెట్టి తెరకెక్కించిన మోస్ట్ అవైటెడ్ చిత్రం 'కాంతార చాప్టర్ 1' లో నటించి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది రుక్మిణి. ఈ సినిమాలో ఆమె నటనకు ప్రేక్షకులు, విమర్శకుల నుంచి విశేష ప్రశంసలు దక్కాయి. ప్రస్తుతం ఈ బ్యూటీ వరుస భారీ ఆఫర్లతో ఫుల్ బిజీగా ఉంది. ఇప్పటికే ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా 'డ్రాగన్'లో నటిస్తూ టాలీవుడ్‌లో సరికొత్త సంచలనం సృష్టిస్తోంది.ఇటీవల కాంతార ఫేమ్ రిషబ్ శెట్టి తెరకెక్కించిన మోస్ట్ అవైటెడ్ చిత్రం 'కాంతార చాప్టర్ 1' లో నటించి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది రుక్మిణి. ఈ సినిమాలో ఆమె నటనకు ప్రేక్షకులు, విమర్శకుల నుంచి విశేష ప్రశంసలు దక్కాయి. ప్రస్తుతం ఈ బ్యూటీ వరుస భారీ ఆఫర్లతో ఫుల్ బిజీగా ఉంది. ఇప్పటికే ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా 'డ్రాగన్'లో నటిస్తూ టాలీవుడ్‌లో సరికొత్త సంచలనం సృష్టిస్తోంది.ఈ క్రమంలోనే రుక్మిణి వసంత్ ఒక ఇంటర్వ్యూలో టాలీవుడ్ స్టార్ హీరోలపై చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. "తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మీకు ఇష్టమైన హీరో ఎవరు? ఎవరితో కలసి జోడీ కట్టాలని ఉంది?" అని ప్రశ్నించగా.. రుక్మిణి ఏమాత్రం సందేహించకుండా తన మనసులోని మాటను బయటపెట్టారు.ఈ క్రమంలోనే రుక్మిణి వసంత్ ఒక ఇంటర్వ్యూలో టాలీవుడ్ స్టార్ హీరోలపై చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. "తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మీకు ఇష్టమైన హీరో ఎవరు? ఎవరితో కలసి జోడీ కట్టాలని ఉంది?" అని ప్రశ్నించగా.. రుక్మిణి ఏమాత్రం సందేహించకుండా తన మనసులోని మాటను బయటపెట్టారు.తెలుగులో తనకు న్యాచురల్ స్టార్ నాని అంటే ఎంతో ఇష్టమని వెల్లడించారు. నాని నటన చాలా సహజంగా ఉంటుందని, ఆయన చేసే వైవిధ్యమైన పాత్రలు, పండించే భావోద్వేగాలు తనను ఎంతగానో ఆకట్టుకుంటాయని చెప్పారు. ఆయన సరసన ఒక్క సినిమాలోనైనా నటించి స్క్రీన్ షేర్ చేసుకోవాలనేది తన కోరిక అని రుక్మిణి వసంత్ తెలిపారు. ప్రస్తుతం రుక్మిణి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి.తెలుగులో తనకు న్యాచురల్ స్టార్ నాని అంటే ఎంతో ఇష్టమని వెల్లడించారు. నాని నటన చాలా సహజంగా ఉంటుందని, ఆయన చేసే వైవిధ్యమైన పాత్రలు, పండించే భావోద్వేగాలు తనను ఎంతగానో ఆకట్టుకుంటాయని చెప్పారు.

తెలుగులో ఆ హీరో అంటే పిచ్చి ఇష్టం..



రామాయణం చివర్లో హనుమాన్ ఎంట్రీ.. హనుమంతుడి సీన్ అదిరిపోయింది.

బాక్సాఫీస్ వద్ద అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'రామాయణం పార్ట్ 1'. తాజాగా నవంబర్ 5న ఈ సినిమా గ్రాండ్ గా థియేటర్లలో విడుదలైంది. డైరెక్టర్ నితీశ్ తివారీ దర్శకత్వంలో రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవి, యశ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంపై ముందు నుంచి భారీ అంచనాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే నవంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ అయింది. ఉదయం నుంచి ఈ చిత్రానికి పాజిటివ్ టాక్ వస్తుంది. అయితే తాజాగా ఈ సినిమాకు సంబంధించిన క్లైమాక్స్, పోస్ట్ క్రెడిట్ సీన్‌కు సంబంధించిన కీలక వివరాలు నెట్టింట లీక్ కావడంతో సోషల్ మీడియాలో ఒక్కసారిగా రచ్చ మొదలైంది.రావణుడిచే సీత అపహరణ , ఆమెను రక్షించే ప్రయత్నంలో జటాయువు తన ప్రాణాలను త్యాగం చేసి విషాదకరంగా మరణించడంతో కథ ఒక భావోద్వేగ మలుపు తీసుకుంటుంది. ఈ సంఘటనలతో తీవ్రంగా కలత చెందిన శ్రీరాముడు, సీతను రక్షించడానికి ప్రతిజ్ఞ చేస్తాడు. ఆయన సంకల్పం ఒక గొప్ప ప్రయాణానికి నాంది పలుకుతుంది, అది చివరికి రావణుడితో జరిగే ఒక మహా సంగ్రామానికి దారితీస్తుంది. సినిమా ముగింపు దశకు చేరుకుంటుండగా, ప్రధాన తారాగణం, సాంకేతిక నిపుణుల పేర్లు కనిపిస్తాయి. ఇదంతా పక్కన పెడితే అదే సమయంలో హనుమంతుడి ఎంట్రీ సీన్ చూపించారు. అందులో సన్నీ డియోల్ ముఖం చూపించలేదు.. కానీ ఆయన భారీ శారీరక రూపాన్ని అద్భుతమైన విజువల్ ద్వారా చూపించారు. దీంతో ఒక్కసారిగా రామాయణం పార్ట్ 2 పై మరింత అంచనాలు పెరిగాయి.ఈ చిత్రంలో పవర్‌ఫుల్ అంజనేయ స్వామి లేదా హనుమంతుడి పాత్రలో బాలీవుడ్ సీనియర్ స్టార్ హీరో సన్నీ డియోల్ నటిస్తున్న విషయం తెలిసిందే. సినిమా ముగింపు దశలో.. సరిగ్గా ఎండ్ క్రెడిట్స్ పడే సమయంలో హనుమంతుడి పాత్రను పరిచయం చేసే సన్నీ డియోల్ ఎంట్రీ సీన్ సినిమాకే హైలైట్‌గా నిలిచింది. బ్యాక్‌గ్రౌండ్‌లో హనుమాన్ చాలీసా మ్రోగుతుండగా, సన్నీ డియోల్ హనుమంతుడిగా గాల్లోకి ఎగురుతూ, అమితమైన బలాన్ని ప్రదర్శించే దృశ్యం ప్రేక్షకుల్లో గూస్‌బంప్స్ తెప్పించేలా



భోజనం చేస్తుంటే ప్రొడక్షన్ బాయ్ వచ్చి అవమానించాడు..

టాలీవుడ్ నటుడు రాజీవ్ కనకాల తన సినీ ప్రస్థానంలోని కొన్ని ఆసక్తికరమైన, కొన్ని షాకింగ్ విషయాలను ఇటీవల పంచుకున్నారు. ముఖ్యంగా, ఆయన తన తొలిరోజు షూటింగ్‌లో ఎదుర్కొన్న అవమానకరమైన సంఘటనను, మహేష్ బాబు పోకిరి సినిమాలో అవకాశం కోల్పోయిన వైనాన్ని వెల్లడించారు. రాజీవ్ కనకాల మాట్లాడుతూ, తన నటన జీవితపు తొలిరోజున ఒక ప్రొడక్షన్ బాయ్ తనను అత్యంత అవమానకరంగా మాట్లాడినట్లు గుర్తు చేసుకున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో, తాను చేతులు కడుక్కుంటుండగా, ఆ ప్రొడక్షన్ బాయ్ "హేయ్, బుద్ధుందా లేదా? నువ్వు ఇక్కడ కూర్చున్నావేంటి? పో ఎహే లే" అని అరిచినట్లు తెలిపారు. అప్పటికి హాస్య నటుడు ఏవివిఎస్ కూడా సినీ పరిశ్రమకు కొత్త కావడంతో, ఈ సంఘటనపై ఆయన కూడా ఏమీ మాట్లాడలేకపోయారని రాజీవ్ చెప్పారు. ఈ అనుభవం నటుడిగా తన మొదటిరోజు తనకు ఎదురైన ఒక చేదు జ్ఞాపకమని వివరించారు. అంతేకాకుండా, మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాలో అజయ్ పోషించిన కీలక పాత్రకు తాను మొదట ఎంపికైనట్లు రాజీవ్ కనకాల తెలిపారు. ఈ విషయం తనకు ఇటీవల సోషల్ మీడియా ద్వారానే తెలిసిందని పేర్కొన్నారు. గతంలో తను నటించిన అమ్మాయి బాగుంది సినిమాలో తన పాత్ర మరణించినందున, పోకిరిలో మళ్ళీ అలాంటి పాత్రను చేయకూడదని మహేష్ బాబు స్వయంగా సూచించారని, దీంతో అజయ్‌కు ఆ అవకాశం



ప్రముఖ నటి రేఖ వేదవ్యాస్ ఓ కార్యక్రమంలో తన వ్యక్తిగత జీవితం, వివాహం, ప్రేమ సంబంధాలపై తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా పంచుకున్నారు. తాను ఇప్పటికీ సింగిల్ గానే ఉన్నానని, మంచి జీవిత భాగస్వామి కోసం ఎదురుచూస్తున్నానని ఆమె వెల్లడించారు. బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌తో పోలుస్తూ, తామిద్దరమే సింగిల్ గా మిగిలిపోతామేమో అని సరదాగా వ్యాఖ్యానించారు. తనకు కొన్ని కోట్ల మంది అభిమానులు ఉన్నా, మంచి అబ్బాయి దొరకడం కష్టంగా మారిందని పేర్కొన్నారు.తనకు రాబోయే భర్త ఎలా ఉండాలి అనే దానిపై పెద్ద ప్లానింగ్ ఏమీ లేదని రేఖ తెలిపారు. చిన్నతనంలో వంద పాయింట్లతో కూడిన లిస్ట్ ఉండేదని, ఇప్పుడు అవేమీ లేవని అన్నారు. తన జీవిత భాగస్వామి జెన్యూన్ గా, మంచి వ్యక్తి అయి ఉండాలని, తనను ప్రేమించేవాడై ఉండాలని ఆమె ఆకాంక్షించారు. బాహ్య సౌందర్యం లేదా ఎత్తు, రంగు వంటి విషయాలకు ప్రాధాన్యత ఇవ్వనని, అవి శాశ్వతం కావని స్పష్టం చేశారు. హార్ట్ పర్మనెంట్ అని, గుణానికే తాను విలువ ఇస్తానని అన్నారు. తన ఇన్‌స్టాగ్రామ్ ఐడి "ఆనందం రేఖ" అని, సీరియస్‌గా సంబంధం కోరుకునే వారు డీఎం చేయవచ్చని సరదాగా సూచించారు.

తనకు రాబోయే భర్త ఎలా ఉండాలి అనే దానిపై పెద్ద ప్లానింగ్ ఏమీ లేదని రేఖ తెలిపారు. చిన్నతనంలో వంద పాయింట్లతో కూడిన లిస్ట్ ఉండేదని, ఇప్పుడు అవేమీ లేవని అన్నారు. తన జీవిత భాగస్వామి జెన్యూన్ గా, మంచి వ్యక్తి అయి ఉండాలని, తనను ప్రేమించేవాడై ఉండాలని ఆమె ఆకాంక్షించారు. బాహ్య సౌందర్యం లేదా ఎత్తు, రంగు వంటి విషయాలకు ప్రాధాన్యత ఇవ్వనని, అవి శాశ్వతం కావని స్పష్టం చేశారు. హార్ట్ పర్మనెంట్ అని, గుణానికే తాను విలువ ఇస్తానని అన్నారు. తన ఇన్‌స్టాగ్రామ్ ఐడి "ఆనందం రేఖ" అని, సీరియస్‌గా సంబంధం కోరుకునే వారు డీఎం చేయవచ్చని సరదాగా సూచించారు.(ప్రేమ అనే భావనపై తనకున్న లోతైన అవగాహనను రేఖ వేదవ్యాస్ వివరించారు. టీనేజ్ లవ్, క్రష్, ఇన్ఫాచ్యుయేషన్, అబ్సెషన్, నిజమైన ప్రేమ మధ్య ఉన్న తేడాలను స్పష్టంగా చెప్పారు. క్రష్ : ఇది ఒక వ్యక్తిపై తాత్కాలిక ఆకర్షణ అని, తనకిష్టమైన నటుడిపై లేదా కాలేజీలో ఒక వ్యక్తిపై ఉండే సాధారణ భావన అని పేర్కొన్నారు.ఇన్ఫాచ్యుయేషన్ : ఇది క్రష్ కంటే ఒక అడుగు ముందుందని, తను నాకు బాయ్‌ఫ్రెండ్ అయితే బాగుండు అనే ఆలోచన అని తెలిపారు. అలాగే అబ్సెషన్: ఇది చాలా ప్రమాదకరమని, ఒక వ్యక్తి నాకు కావాల్సిందే లేదంటే అది ఈగోగా మారుతుందని చెప్పారు.ప్రేమ అనే భావనపై తనకున్న లోతైన అవగాహనను రేఖ వేదవ్యాస్ వివరించారు. టీనేజ్ లవ్, క్రష్, ఇన్ఫాచ్యుయేషన్, అబ్సెషన్, నిజమైన ప్రేమ మధ్య ఉన్న తేడాలను స్పష్టంగా చెప్పారు. క్రష్ : ఇది ఒక వ్యక్తిపై తాత్కాలిక ఆకర్షణ అని, తనకిష్టమైన నటుడిపై లేదా కాలేజీలో ఒక వ్యక్తిపై ఉండే సాధారణ భావన అని పేర్కొన్నారు.ఇన్ఫాచ్యుయేషన్ : ఇది క్రష్ కంటే ఒక అడుగు ముందుందని, తను నాకు బాయ్‌ఫ్రెండ్ అయితే బాగుండు అనే ఆలోచన అని తెలిపారు. అలాగే అబ్సెషన్: ఇది చాలా ప్రమాదకరమని, ఒక వ్యక్తి నాకు కావాల్సిందే లేదంటే అది ఈగోగా మారుతుందని చెప్పారు.

అలాంటి వాళ్లు ఎవరైనా ఉంటే నా ఇన్‌స్టాగ్రామ్‌లో మెసేజ్ చేయండి